/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | శనివారం • 11-2-2023 • సంపుటి:7 • సంచిక:37 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘ మాసం, శనివారం, తిథి : పంచమి ఉ.9.08 వరకు, నక్షత్రం: చిత్తా ,మ :12.18 వరకు, వర్జ్యం: ఉ.07.27-09.06 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.19-09.05 వరకు, రాహుకాలం: మ.9.39-11.04 వరకు

## ఇస్రో శాస్త్రవేత్తల మరో ఘనత

నింగిలోకి దూసుకెళ్లిన ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్

ప్రయోగం విజయవంతం అయినట్లు ప్రకటన



2

## ఆపరేషన్ దోస్త్

• భూకంప ప్రాంతాల్లో జోరుగా సహాయాక చర్యలు

• నిరంతరంగా శ్రమిస్తున్న భారత బృందాలు

• భారత్ ఆర్మీ సేవలను కొనియాడిన టర్కి మహిళ



2

## రాజస్థాన్ అసెంబ్లీలో గందరగోళం

పాత బడ్జెట్‌ను చదివిన సీఎం

సీఎం గెహ్లాట్ బడ్జెట్ ప్రసంగంపై బిజెపి విమర్శలు

పాత బడ్జెట్ కాపీని చదువుతున్నారని ఎద్దేవా




జయపుర, ఫిబ్రవరి 10 : రాజస్తాన్ అసెంబ్లీ శుక్రవారం రసాభాసగా మారింది. రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రతిపక్ష బిజెపి నిరసనలు వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి గెహ్లాట్ బడ్జెట్‌ను చదువుతుండగా.. అది పాత బడ్జెట్ అంటూ బిజెపి ఆరోపిస్తూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్య మంత్రి తప్ప మరెవరూ బడ్జెట్ కాపీని పొందకూడదని, అయితే బడ్జెట్ ..మిగతా 2లో

## గొప్ప చదువులతోనే

# పేదల రాతలు మారుతాయి

• వైయస్ఆర్ కల్యాణ మస్తు, షాదీ తోఫా ప్రారంభోత్సవంలో సీఎం
• పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం సాయం
• 4,536 కుటుంబాలకు రూ.38.18 కోట్లు పంపిణీ
• డ్రాపౌట్ రేట్ తగ్గించడమే లక్ష్యంగా ఈ పథకం అమలు
• ఖర్చుకు వెనుకాడకుండా నిధులు ఖర్చు చేస్తున్నాం
• ఈ పథకం పొందాలంటే వధూవరులకు 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి
• లంచాలు, వివక్షతకు తావు లేకుండా పథకం అమలు
• లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసిన సీఎం జగన్



అమరావతి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): గొప్ప చదువులతోనే పేదల రాతలు మారుతాయని, ఖర్చుకు వెనుకాడ కుండా నిధులు ఖర్చు చేస్తున్నామని సిఎం జగన్ అన్నారు. పేదింటి ఆడబిడ్డలను చదు వులో ప్రోత్సహించడం, బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రాధాన్యత ఉంటుందని సిఎం జగన్ తెలిపారు. 'వైఎస్సార్ ..మిగతా 2లో

### ఇస్రో శాస్త్రవేత్తలకు సీఎం జగన్ అభినందనలు



తిరుపతి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): శ్రీహరికోట నుంచి ఎస్ఎస్ఎల్వీ డీ2 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగంలో ఎస్ఎస్ఎల్వీ డీ2.. మూడు ఉప గ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లింది. దీని ద్వారా 2 దేశీయ, అమెరికాకు చెందిన ఒక ఉపగ్రహం కక్షలోకి వెళ్లనున్నాయి. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు.

## డబుల్ ధమాకా

• ఒకేసారి పట్టాలెక్కిన రెండు వందే భారత్ రైళ్లు!

• పచ్చజెండా ఊపిన ప్రధాని



ముంబయి, ఫిబ్రవరి 10 : దేశంలోని పలు ముఖ్య నగరాల మధ్య రైల్వేశాఖ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నడుపుతున్నవందే భారత్ రైళ్లకు విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఎనిమిది సెమీ హైస్పీడ్ రైళ్లను ప్రారంభించగా.. తాజాగా ఒకే రోజు రెండు రైళ్లకు ప్రధాని నరేంద్ర మోదీ పచ్చజెండా ఊపారు. అత్యాధునిక హంగులు, విమానం తరహాలో పలు సేవలందిస్తున్న ఈ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లను మహారాష్ట్రలోని ముంబయిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ నుంచి ప్రధాని ప్రారంభించారు. ముంబయి-పుణె-సోలాపూర్ మధ్య ఒక రైలు సేవలందించనుండగా.. ముంబయి-నాసిక్ రోడ్- షిర్డీకి మరో రైలు నడవనుంది. ఈ రైళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ శిందే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్, కేంద్ర ..మిగతా 2లో

## మోదీ డాక్యుమెంటరీ వివాదం

బీబీసీ బ్యాన్‌కు నో చెప్పిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : ప్రధాని నరేంద్ర మోదీపై బీబీసీ ప్రసారం చేసిన ఓ డాక్యుమెంటరీ రాజకీయం పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. కేంద్రం ఆ డాక్యుమెంటరీని, దానికి సంబంధించిన లింకులను భారత్లో బ్లాక్ చేసింది. దీంతో, ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. తాజాగా పిటిష్ప విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అదే సమయంలో భారత్లో ..మిగతా 2లో

## కాపులు ఎటు ఉంటే అధికారం అటే

వారికి రిజర్వేషన్లను ఇవ్వాల్సిందే

అవసరాన్ని బట్టే కాపులను వాడుకుంటారు

బిజెపి నేత కన్నా లక్ష్మీనారాయణ సంచలన వ్యాఖ్యలు



గుంటూరు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): ఏపీలో 22 శాతం ఉన్న కాపులు ఎటు ఉంటే అటు అధికారం రావటం 1989 నుంచి చూస్తున్నామని బీజేపీ నేత కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. కాపులకు రిజర్వేషన్ల డిమాండ్ సుదీర్ఘ కాలం నుంచి ఉందని... చాలా మంది నాయకులు రిజర్వేషన్‌ల కోసం పోరాటాలు చేశారని గుర్తుచేశారు. కాపులకు రిజర్వేషన్‌లు ఇవ్వాలని తాను కూడా కోరుకుంటున్నట్లు తెలిపారు.శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల సమయంలోనే ఓట్లు అవసరం కాబట్టి కాపులను వాడుకుంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అత్యధిక శాతం ఉన్న కాపులను వాడుకునే ప్రయత్నం ప్రతిసారి జరుగుతోందన్నారు. పవన్ కళ్యాణ్ తొమ్మిదేళ్ల క్రితం పార్టీ పెట్టారని... జనసేన పార్టీని బయట నుంచి ఎవ్వరూ ప్రభావితం చేయకుండా చూడాలని కోరారు. జనసేనను అధికారంలోకి తీసుకురావటంపై పవన్ కల్యాణ్ నిర్ణయానికి వదిలేస్తే మంచిదని అభిప్రాయపడ్డారు. జీవీఎల్ ఏం సాధించారని కాపులతో సన్మానాలు చేస్తున్నారో అర్థం కావటం లేదని, జీవీఎల్ పార్లమెంట్ లో అడిగిన సమాచారం గూగుల్‌లో కొట్టినా వస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ఓబీసీ రిజర్వేషన్లకు చట్ట సవరణ చేసి రాష్ట్రాలకు అధికారం ఇచ్చిందన్నారు. దాన్ని ..మిగతా 2లో

## రైళ్లలో అత్యవసర మందులతో ఫస్ట్ ఎయిడ్

విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్రం జవాబు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (మనం బ్యూరో) : రైలు ప్రయాణీకులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు దేశంలోని అన్ని రైళ్లు, రైల్వే స్టేషన్లలో అత్యవసర మందులు, మెడికల్ సామాగ్రి, ఆక్సిజన్ సిలిండర్ కలిగిన మెడికల్ బాక్సను ఏర్పాటు చేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపీ ఎంపీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ అత్యవసర పరిస్థితులలో ప్రయాణీకులకు ఫస్ట్ ఎయిడ్ సేవలు చేసేలా ఫ్రంట్ లైన్ సిబ్బంది అయిన ట్రైన్ టికెట్ ఎగ్జామినర్ (టీటీఈ), ట్రైన్ గార్డులు, సూపరింటెండ్లు, స్టేషన్ మాస్టర్లకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. రైళ్లు, రైల్వే స్టేషన్లలో అత్యవసర వైద్య సేవలు కల్పించే అంశాన్ని పరిశీలించాలన్న సుప్రీం కోర్టు ఆదేశా లకు అణుగుణంగా ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులతో ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. అన్ని ప్రయాణీకుల రైళ్లతో పాటు రైల్వే స్టేషన్లలో అత్యవసర మందులతో కూడిన మెడికల్ బాక్సను ఏర్పాటు చేయాలని, రైల్వే సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ సేవలు అందించడంలో శిక్షణ ఇవ్వాలని, రైలు ప్రయాణీకులలో ఎవరైనా డాక్టర్ అందుబాటులో ఉంటే వారి చేత లేదా సమీప రైల్వే స్టేషన్లో అస్వస్థతకు గురైన ప్రయాణికునికి తక్షణ వైద్య సేవలు అందే సదుపాయం కల్పించాలని నిపుణుల సంఘం సిఫార్సు ..మిగతా 2లో

## దేశంలో అదానీ - హిండెన్‌బర్గ్ ప్రకంపనలు

సుప్రీంకోర్టు కీలక నిర్ణయం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : అదానీ గ్రూప్‌పై హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణలతో స్టాక్ మార్కెట్లోని పెట్టు బడిదారులు తీవ్రంగా నష్ట పోయారు. అదానీ గ్రూపు ఆర్థిక అవకతవకలపై చర్చించాలని ప్రతిపక్షాలు ఉభయ సభల్లో వాయిదా తీర్మానాలను ప్రవేశపెట్టాయి. ఆదానీ ప్రకంపనలు ఇంకా పార్లమెంట్‌లో కొనసాగుతున్నాయి. చివరికి ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. అదానీ - హిండెన్ బర్గ్ వివాదంపై జోక్యం చేసుకోవాలంటూ దేశ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. దీనిపై సుప్రీంకోర్టు ..మిగతా 2లో

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పోలవరం ఆలస్యం

చంద్రబాబు అనాలోచిత చర్యలతో ప్రాజెక్టు నిర్మాణంలో సమస్యలు

పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి అంబటి రాంబాబు



ఏలూరు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): పోలవరం ప్రాజెక్టు ని ర్మాణ పనులను ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు పరిశీ లించారు. ప్రాజెక్టులోని లోయర్ కాఫర్ డ్యామ్, డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా మంత్రి ..మిగతా 2లో

## వైద్యుల నిర్లక్ష్యంతో గిరిజన విద్యార్థిని మృతి

పట్టించుకోని పాఠశాల యాజమాన్యం

న్యాయం కోసం మాజీ ఎమ్మెల్యే వంతల డిమాండ్



దేవీపట్నం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : సకాలంలో వైద్యం అందక గిరిజన విద్యార్థినీ మృతి చెందిన సంఘటన మండలంలోని ముసినిగుంట ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో గురువారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే అదే పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న కచ్చులూరు గ్రామా నికి చెందిన కానెం ఈశ్వరీదేవీ(15) గత సోమవారం నుంచి అనారోగ్యంతో బాధపడుతుంది. బుధవారం బాలికను ఇందుకూరుపేట ..మిగతా 2లో

## జగన్ తీరుతో విద్యావ్యవస్థ నిర్వీర్యం

దోపిడీ కోసమే విద్యావ్యవస్థలో పథకాలు అమలు

మాజీ మంత్రివ యనమల రామకృష్ణుడు ఆరోపణ



2


## మంచిమాట

నీ మొదటి విజయం తరువాత
అలక్ష్యం ప్రదర్శించవద్దు,
ఎందుకంటే నీ రెండవ
ప్రయత్నంలో కనుక నువ్వు
ఓడిపోతే, నీ మొదటి గెలుపు
అదృష్టం కొద్దీ వచ్చింది అని
చెప్పడానికి చాలా మంది
ఎదురుచూస్తు ఉంటారు.

శుభోదయం

## లోకేశ్ యువ 'గంగాళం' అట్టర్ ఫ్లాప్

• బాబు స్వార్థానికి ప్రతిరూపమే అమరావతి
• అమరావతిని రాజధాని చేసే హక్కు బాబుకు ఎవరిచ్చారు?
• జాతీయ స్థాయి బ్రోకర్ చంద్రబాబే
• దండయాత్ర చేసేంతటి పోటుగాడివా లోకేశ్?
• పాదయాత్రల పరువు తీస్తున్న లోకేశ్
• 6 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత వైయస్ జగన్‌దే
• వైయస్ఆర్ సీపీ సంయుక్త కార్యదర్శి కారుమూరి వెంకటరెడ్డి



2

## మీ నోరు డెటాల్‌తో కడుక్కోండి

కాంగ్రెస్‌పై నిర్మలమ్మ విమర్శలు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా భాజపా ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న అవినీతి ఆరోపణలకు ..మిగతా 2లో

## చంచల్‌గూడ జైలుకు వివేకా హత్యకేసు నిందితులు

వివేకాహత్యకేసు వచ్చే నెల 10కి వాయిదా



2

## ఇస్రో శావేత్తల మరో ఘనత

బెంగళూరు, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఉదయం 9.18 నిమిషాలకు ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. తెల్లవారుజామున 6.30 గంటల కౌంట్ డౌన్ అనంతరం.. షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్ ప్రయోగించబడింది. 2022 ఆగస్టు 7న ఇస్రో ప్రయోగాత్మకంగా నిర్మించి ప్రయోగించిన ఎస్ఎస్ఎల్‌వి డి1 రాకెట్ సాంకేతిక కారణాలతో విఫలమైంది. ఉపగ్రహాల్ని కక్షలోకి ప్రవేశపెట్టలేకపోయింది. తాజాగా లోపాల్ని సరిదిద్ది ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్ రూపొందించి ప్రయోగిం చారు. డి2 రాకెట్ మొత్తం పొడవు 34 మీటర్లు, వెడల్పు2 మీటర్లు, బరువు 119 టన్నులు. 450 కిలో మీటర్ల ఎత్తులో 785 సెకన్ల వ్యవధిలో 156.3 కిలోల బరువున్న ఈవోఎస్07, 8.7 కిలోల బరువున్న ఆజాదీ శాట్ 02 ఉపగ్రహం, అమెరికాలోని అంటారిస్ సంస్థకు చెందిన 11.5 కిలోల బరువున్న జానుస్01 ఉపగ్రహాన్ని రోదసీలోకి పంపారు. ఈ ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో అతి తక్కువ ఖర్చుతో అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపించిన దేశంగా ఇస్రో సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రపంచ అంతరిక్ష వాణిజ్య మార్కెట్ లో భారత్ దూసుకుపోనుంది. తక్కువ ఖర్చుతో ప్రపంచ దేశాలుకు సంబంధించిన చిన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన ఘనత ఇస్రో సాధించింది.

## ఆపరేషన్ దోస్త్

(మొదటిపేజీ తరువాయి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : తుర్కియే, సిరియా దేశాల సరిహద్దుల్లో సంభవించిన భారీ భూకంపం ఎంత నష్టాన్ని మిగిల్చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ఘోర విపత్తులో ఇప్పటి వరకు 20వేల మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. వేలాది మంది శిథిలాల కిందే చిక్కుకున్నారు. భూకంపం ధాటికి విలవిల్లాడుతున్న ఆ రెండు దేశాలకు ప్రపంచదేశాలు ఆపన్నహస్తం అందిస్తున్నాయి. ఈ దీనస్థితిని గమనించిన భారత్.. ఆ రెండు దేశాలకూ సాయం చేసేందుకు ముందుకొచ్చిన విషయం తెలిసిందే. 'ఆపరేషన్ దోస్త్' పేరిట సహాయక చర్యలు అందిస్తోంది. ఇందులో భాగంగా మందులు, ఇతర వైద్య పరికరాలు, సిబ్బందిని అక్కడికి పంపింది. సందర్భంగా భారత సైన్యం భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. క్షతగాత్రులకు అవసరమైన వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ తరుణంలో ఇండియన్ ఆర్మీ మనసుల్ని హత్తుకునే ఫోటో ఒకటి షేర్ చేసింది. కృతజ్ఞతతో కూడిన టర్కిష్ మహిళ.. సహాయక చర్యల్లో ఉన్న భారత మహిళా సైనికురాలిని హత్తుకుని.. ముద్దు పెట్టింది. ఈ ఫొటో షేర్ చేసిన ఇండియన్ ఆర్మీ 'వి కేర్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఇండియన్ ఆర్మీకి సెల్యూట్ చేస్తున్నారు. ఆర్మీ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు. 'వారు యద్ధం కోసమే కాదు. సొంత దేశ ప్రజలను.. అవసరమైతే ఇతర దేశాలను రక్షించేందుకు ముందుంటారు. బిగ్ కుడోస్ టు టీమ్' అంటూ రాసుకొస్తున్నారు.

## రాజస్థాన్ అసెంబ్లీలో గందరగోళం

(మొదటిపేజీ తరువాయి)

కాపీని కోసం రాష్ట్ర ప్రభుత్వ అధికారులు హడావిడీ చేయడంతో నలుగురైదుగురు చేతుల్లోకి మారిందని బిజెపి ఛబ్రా ఎమ్మెల్యే గులాబ్ చంద్ కటారియా, బిజెపి నేత ప్రతాప్ సింగ్ సంఘ్వీలు ఆరోపించారు. బడ్జెట్ లీకైందని, ముఖ్యమంత్రి కొత్త బడ్జెట్‌ను తీసుకురావాలని డిమాడ్ చేశారు. సభ తిరిగి ప్రారంభం కాగానే .. ఈ ఆరోపణలను ముఖ్యమంత్రి గెహ్లాట్ తోసిపుచ్చారు. బడ్జెట్ లీక్ కాలేదని, గతేడాది బడ్జెట్‌కు చెందిన అదనపు పేజీ సూచనల కోసం తాజా బడ్జెట్ పత్రాలలో చేర్చారని అన్నారు. బిజెపి ఆరోపణలపై గెహ్లాట్ విరుచుకుపడ్డారు. రాజస్తాన్ అభివృద్ధికి, ప్రగతికి వ్యతిరేకమని చూపించాలనుకుంటుందని అన్నారు. చిల్లర రాజకీయాల కోసం బిజెపి బ్జడెట్‌ను కూడా విడిచిపెట్టడం లేదని మండిపడ్డారు. పొదుపు, ఉపశమనం, పురోగతి ఈ ఏడాది రాష్ట్ర బ్జడెట్ థీమ్ అని, అది బిజెపికి అడ్డంకిగా మారిందని అన్నారు. అయితే మొదట అశోక్ గెహ్లాట్ 202324 బడ్జెట్‌కు బదులుగా పట్టణ ఉపాధి మరియు కృషి బడ్జెట్‌పై మునుపటి బ్జడెట్‌ను చదివారు. గతేడాది బడ్జెట్‌లో రెండు ప్రకటనలు చేసిన వెంటనే .. బిజెపి సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు.

## మోదీ డాక్యుమెంటరీ వివాదం

(మొదటిపేజీ తరువాయి)

బీబీసీ ఛానల్ ప్రసారం కాకుండా బ్యాన్ చేయాలని వేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టి వేసింది. కాగా, ఇండియా ద మోదీ క్వశ్చన్ పేరిట బీబీసీ డాక్యుమెంటరీని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక, గుజరాత్ అల్లర్లతో పాటు ప్రధాని మోదీకి సంబంధించిన ఈ డాక్యుమెంటరీ తప్పుదోవ పట్టిస్తోందంటూ కేంద్రం బ్యాన్ విధించింది. సోషల్ మీడియా లోనూ ఎక్కడా ఈ వీడియో క్లిప్లు కనిపించకుండా సెన్సార్ విధించింది. ఈ క్రమంలోనే హిందూ సేన అసలు బీబీసీ ఛానల్నే సెన్సార్ చేయాలంటూ సుప్రీం కోర్టుని ఆశ్రయించింది. దీనిపై అసహనం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు చివరకు ఆ పిటిషన్ను తిరస్కరించింది. అంతకుముందు అత్యున్నత న్యాయ స్థానం.. కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఆ డాక్యుమెంటరీకి సంబంధించిన ఒరిజినల్ రికార్డులను సమర్పించాలని ఆదేశించింది. మూడు వారాల్లో కేంద్రం సమాధానం ఇవ్వాలని తేల్చి చెప్పింది. ఏప్రిల్కు విచారణను వాయిదా వేసింది.

## దేశంలో అదానీ - హిండెన్‌బర్గ్ ప్రకంపనలు

(మొదటిపేజీ తరువాయి)

విచారణ చేపట్టింది. సీజేఐ చంద్రచూడ్, జస్టిస్ పీఎస్. నరసింహ, జస్టిస్ జేబీ. పార్థివాలాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఇన్వెస్టర్ల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. నిపుణలతో కమిటీ వేస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. హిండెన్‌బర్గ్ నివేదిక వివాదంపై సెబీ, కేంద్రం అభిప్రాయం కోరింది. అదానీ గ్రూప్‌పై వస్తున్న ఆరోపణలను పరిశీలించాలని, జడ్జీతో కూడిన నిపుణులైన ప్యానల్ బృందాన్ని ఏర్పాటు చేయాలని కోర్టు సూచించింది. అదానీ అంశంలో కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తే వివాదంలోని ప్రస్తుత పరిస్థితులు, పరిశీలన కోసం నిపుణుల కమిటీని ఏర్పాటుకు సూచించామని సీజేఐ చెప్పారు. ఆ కమిటీలో న్యాయమూర్తి, సంబంధిత నిపుణులను చేర్చవలసిందిగా తెలిపారు. రెగ్యులేటరీ ప్రక్రియపై ఆందోళన, గత రెండు వారాల్లో జరిగిన ఈ సంఘటనతో దేశ పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపేందుకు కృషి చేయాలని సొలిసిటర్ జనరల్కు సూచించినట్లు పేర్కొన్నారు. తదుపరి విచారణను ఫిబ్రవరి13కు వాయిదా వేసింది.

## మీ నోరు డెటాల్‌తో కడుక్కోండి

(మొదటిపేజీ తరువాయి)

ఘాటుగా స్పందించారు. విపక్ష నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ''అవినీతి గురించి కాంగ్రెస్ మాట్లాడుతుండటం ఆశ్చర్యంగా ఉంది. మీరు మీ నోళ్లను డెటాల్తో శుభ్రం చేసుకోండి భయ్యా. ఒకవేళ అలా చేసుకున్నా మీ నోళ్లు శుభ్రం కావు'' అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కొన్ని నెలల కిందట హిమాచల్ ప్రదేశ్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి రాగానే పెట్రోల్ ధరలపై వ్యాట్ పెంచేసిందని ఆర్థిక మంత్రి దుయ్యబట్టారు. దీంతో అక్కడ ఇంధన ధరలు పెరిగాయన్నారు. ''కాంగ్రెస్ సంప్రదాయం ఇదే. ఆరోపణలు చేస్తారు. సభ నుంచి వాకౌట్ చేస్తారు. అంతేగానీ ఎవరి మాటా వినరు'' అంటూ నిర్మలా సీతారామన్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ బడ్జెట్ ప్రసంగంలో తప్పుల గురించి కూడా నిర్మలమ్మ ప్రస్తావించారు. ''రాజస్థాన్ కష్టాల్లో ఉంది. తప్పులు ఎవరైనా చేస్తారు. కానీ గతేడాది బడ్జెట్ చదవాల్సిన పరిస్థితి ఎవరికీ రాకుండా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా'' అంటూ వ్యంగ్యంగా అన్నారు. రాజస్థాన్ అసెంబ్లీలో శుక్రవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి గహ్లోత్.. కొంతసేపు గతేడాది పద్దులోని విషయాలనే చదవడం గందరగోళానికి దారితీసింది. ఈ తప్పిదాన్ని ఓ కాంగ్రెస్ మంత్రి గుర్తించి ప్రసంగాన్ని ఆపించారు.

# గొప్ప చదువులతోనే పేదల రాతలు మారుతాయి

(మొదటిపేజీ తరువాయి)

కల్యాణమస్తు', 'వైఎస్సార్ షాదీ తోఫా' పథకాల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు. అర్హులైన 4,536 మంది లబ్దిదారులకు రూ.38.18 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ...అక్టోబరుడిసెంబర్ మధ్య పెళ్లిళ్లు చేసుకున్నవారికి దరఖాస్తు చేసుకోవడానికి ఒక నెలపాటు సమయం ఇచ్చామన్నారు. ఫిబ్రవరిలో వెరిఫికేషన్ పూర్తిచేసి ఈరోజు నేరుగా వారికి నగదు జమచేస్తున్నామన్నారు. సమాజంలో మార్పు తీసుకువచ్చే దిశగా పథకం అమలు చేస్తున్నా మని తెలిపారు. ప్రతి సంవత్సరంలో ప్రతీ త్రైమాసికానికి సంబంధించి ఇదే పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం బీసీల కుతాంతర వివాహాలకు రూ.50వేలు ప్రకటిస్తే.. వైసిపి ప్రభుత్వం రూ.75 వేలు అందిస్తోందన్నారు. మైనారీలకు వాళ్లు రూ.50వేలు ప్రకటిస్తే వైసిపి లక్ష రూపాయలు ఇస్తుందన్నారు. భవన, ఇతర కార్మికులకు గతంలో రూ.20వేలు అయితే, ఇప్పుడు రూ.40వేలు ఇస్తున్నామన్నారు. గతంలో వికలాంగులకు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించి వారిని మోసం చేస్తే వైసిపి ప్రభుత్వం మాత్రం వారిని ఆదుకుని లక్ష 50వేల రూపాయలు అందిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ పేర్కొన్నారు. వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా లబ్దిదారుల ఖాతాల్లో నగదును ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జమ చేశారు. అక్టోబరు డిసెంబర్ మధ్య పెళ్లిళ్లు చేసుకున్నవారికి దరఖాస్తు చేసుకోవడానికి ఒక నెలపాటు సమయం ఇచ్చామని, ఫిబ్రవరిలో వెరిఫికేషన్ పూర్తిచేసి, ఇవాళ నేరుగా వారికి నగదు జమచేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరంలో ప్రతి త్రైమాసికానికి సంబంధించి ఇదే పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామని, జనవరి ఫిబ్రవరి మార్చి నెలలకు సంబంధించి దరఖాస్తులో ఏప్రిల్‌లో స్వీకరిస్తామని, మే నెలలో వారికి అందజేస్తామన్నారు. ఈ పథకం సమూలంగా ఒక మార్పును తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోందని, పేదవాడి తలరాత మారాలంటే.. చదువు అనే అస్త్రాన్ని ఇవ్వగలిగితేనే తలరాతలు మారుతాయన్నారు సీఎం జగన్. పిల్లలను చదివించడానికి పెట్టే ప్రతి రూపాయి కూడా ఖర్చుగా భావించడం లేదని, పిల్లలకు ఇచ్చే ఆస్తిగానే భావిస్తున్నామన్నారు. వయసు మాత్రమే కాదు, చదువు కూడా ఒక అర్హతగా ఈపథకానికి నిర్దేశిరచామని వ్యాఖ్యానించారు. ఇక పెళ్ళైనవారే కాకుండా వారి తర్వాత తరాలు కూడా చదువుల బాట పట్టాలనే ఇది చేస్తున్నామని, పిల్లల చదువులను ప్రోత్సహించడం, బాల్యవివాహాలను నివారించడం, స్కూళ్లలో డ్రాప్ అవుట్స్‌ను తగ్గించడమే లక్ష్యంగా ఈ పథకం పెట్టామన్నారు. కనీస వయస్సు.. నా చెలలెమ్మలకు 18 ఏళ్లు, నా తమ్ములకు 21 ఏళ్లు నిర్దేశిరచాం.. టెన్త్ సర్టిఫికెట్ కచ్చితంగా ఉండాలని చెబుతున్నామన్నారు. ఈ ప్రోత్సాహకం కోసం కనీసంగా టెన్త్ వరకూ తీసుకున్నామని, తర్వాత అమ్మ ఒడి ఉండటంతో సహజంగానే ఇంటర్మీడియట్ చదువుకుంటారు.. ఆ తర్వాత విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు ఉన్నాయి.. అందుకే ఇంటర్మీడియట్ నుంచి వారి చదువులు ఆగిపోకుండా ముందుకు కొనసాగుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతోపాటు దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల్లోని ఆడపిల్లలందరికీ కూడా మంచి జరుగుతుందని, వచ్చే త్రైమాసికం నుంచి కళ్యాణమస్తు, షాదీ తోఫా డబ్బులు పెళ్లికూతురు తల్లుల ఖాతాల్లోకి వేస్తున్నామని పేర్కొన్నారు. పలువురి సూచనలమేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని, పెళ్లిళ్లకోసం కొంత కాలం ఆగొచ్చు.. కానీ చదువులు ఆగిపోకూడదనేది మా ఉద్దేశమన్నా రు. అమ్మాయిలు చదువుల బాట పడితేనే సమాజం బాగుపడుతుందని, పదేళ్ల తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయి? అన్న ఆలోచనతో మనం అడుగులు ముందుకేస్తున్నామన్నారు. ప్రపంచంలో పోటీ విపరీతంగా ఉంది. మన పిల్లలకు ఎక్కడకు వెళ్లినా.. గెలిచే పరిస్థితి ఉండాలి. అందుకే విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో మెరుగుపరచడానికి అన్నిరకాల చర్యలు తీసుకున్నాం.. అమ్మ ఒడి, సంపూర్ణ పౌష్టికాహారం, విద్యాకానుక, బైలింగువల్ టెక్స్ట్‌బుక్, నాడునేడుతోపాటు, నాడునేడులో చివరి కార్యక్రమం ఆరోతరగతి పైన అన్ని క్లాసుల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, 8వ తరగతిలోకి రాగానే వారందరికీ ట్యాబ్స్, బైజూస్ కంటెంట్, సీబీఎస్ఈ సిలబస్, హయ్యర్ ఎడ్యుకేషన్ కోసం విద్యాదీవెన, వసతి దీవెన, ఉద్యోగాలు కల్పించేలా పాఠ్యప్రణాళిక, విదేశాల్లో అత్యుత్తమ కాలేజీల్లో సీట్లు సంపాదించేవారికి రూ.1.25 కోట్ల వరకూ వారికి సహాయాన్ని విదేశీ విద్యాదీవెన ఇస్తున్నామని వివరించారు. గ్రామ సచివాలయ స్థాయిలోనే మ్యారేజ్ సర్టిఫికేట్స్, దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎక్కడా కూడా లంచాలకు, వివక్షకు తావులేకుండా చర్యలు చేపడుతున్నా మన్నారు. గతంలో కూడా ఇలాంటి తరహా కార్యక్రమం ప్రకటించారు. కానీ అమలు మాత్రం దారుణంగా ఉండేది. మంచి చేయాలన్న ఆలోచనతో చేసింది కాదు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆరోజు తీసుకు వచ్చారు. అరకొరగా డబ్బులు ఇచ్చారు.. అవికూడా పూర్తిగా ఇవ్వలేదని ఆరోపించారు. 201819 సంవత్సరంలో 17,709 మంది లబ్దిదారులకు రూ. 68.68 కోట్లు ఎగ్గొట్టారు. 2018 అక్టోబరు నుంచి పూర్తిగా ఎగ్గొట్టారు. కేవలం ప్రకటనలకే ఆనాడు పథకం పరిమితమైంది. ఎస్సీలకు గతంలో రూ.40వేలు అయితే ఇప్పుడు లక్ష చేశాం. ఎస్సీలు కులాంతర వివాహాలకు గతంలో రూ.75వేలు ప్రకటిస్తే ఇప్పుడు రూ.1.2లక్షలు చేసి అమలు చేస్తున్నాం. ఎస్టీలకు రూ.50 వేలు గతంలో అయితే.. ఇప్పుడు రూ.1 లక్ష ఇస్తున్నాం. అలాగే ఎస్టీ కులాంతర వివాహాలకు గతంలో రూ.75వేలు అయితే ఇప్పుడు రూ.1.2 లక్షలు ఇస్తున్నాం. బీసీలకు గతంలో రూ.35వేలు అయితే ఇప్పుడు రూ.50 వేలు, బీసీలు కులాంతర వివాహాలకు గతంలో రూ.50వేలు అయితే ఇప్పుడు రూ.75వేలు, మైనార్టీలకు గతంలో రూ.50 వేలు అయితే ఇప్పుడు రూ.1 లక్ష రూపాయలు, విభిన్న ప్రతిభావంతులకు గతంలో రూ.1 లక్ష అని చెప్తే.. ఇప్పుడు రూ.1.5 లక్షలు, భవన, ఇతర కార్మికులకు గతంలో రూ.20వేలు అయితే, ఇప్పుడు రూ.40వేలు ఇస్తున్నామని సీఎం జగన్ వెల్లడించారు.

# జగన్ తీరుతో విద్యావ్యవస్థ నిర్వీర్యం

అమరావతి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): విద్యా వ్యవస్థ నిర్వీర్యం దిశగా సిఎం జగన్ అడుగులు వేస్తున్నారని తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు, శాసనమండలి ప్రధాన ప్రతిపక్ష నేత, యనమల రామకృష్ణుడు ఆరోపించారు. దోపిడీ కోసమే విద్యావ్యవస్థలో పథకాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటనను విడుదల చేశారు.ఉమెన్ స్కూల్ ఎడ్యుకేషన్ లో దేశంలోనే 10వ స్థానంలో ఉన్నామని, విద్యా ప్రమాణాలు పడిపోయాయని అసర్ నివేదిక భయటపెట్టిందని తెలిపారు. అసమర్ధత వలన విద్యార్థుల డ్రాప్ అవొట్స్ పెరిగిపోయాయని, పదవ తరగతి ఫలితాలు కేవలం 64.02 శాతం మాత్రమే రావడం సిగ్గుచేట్టన్నారు. సిఎం జగన్ పర్యటనల కోసం స్కూల్ బస్సులు బలవంతంగా లాక్కొంట పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు దౌర్జన్యంగా మూయించేస్తున్నారని ఆగ్రహించారు. నాణ్యమైన విద్యలో రాష్ట్రం 3వ స్థానం నుంచి 19వ స్థానానికి దిగజార్చారని తెలిపారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులచే మద్యం షాపుల వద్ద ఉంచి మద్యాన్ని అమ్మించిన హీన చరిత్ర ప్రభుత్వానిదని అన్నారు. ప్రతి ఏటా డీఎస్సీ జరుపుతానని హామీనిచ్చి ఒక్క డీఎస్సీ జరపకుండా దాదాపు 50వేల టీచర్ పోస్టులను ఖాళీగా ఉంచారని విమర్శించారు. ఉపాధ్యాయుల నియమకాలు చేపట్టకూడదనే నిబంధనకు ఒప్పుకొని ప్రపంచ బ్యాంకు నుంచి రూ.2వేల కోట్లు రుణం కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. 3,4,5 తరగతుల విలీనం పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడంతో ఈ ఏడాది దాదాపు 3.50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి తరలిపోయారని తెలిపారు. విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఎగ్గొట్టి అమ్మ ఒడి పేరుతో 84 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 44 లక్షల మంది విద్యార్థులకు అమ్మ ఒడి పేరుతో నమ్మకద్రోహం చేశారన్నారు. టీడీపీ హయాంలో 4,528 మంది విద్యార్థులను విదేశీ విద్యకు పంపిస్తే జగన్ రెడ్డి విద్యార్థుల సంఖ్య తగ్గించేందుకు నిబంధనలు పెంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులను మోసం చేశారన్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థలను నిర్వీర్యం చేశారని, మన బడి నాడు నేడు పథకం పేరుతో రంగులు కొట్టి రూ.16వేల కోట్లు దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. విద్యా కానుక పేరుతో నాశిరకం బ్యాగ్, బూట్లు ఇస్తున్నారు. దాదాపు 40 శాతం పుస్తకాలు ఇంత వరకు పంపిణీ చేయలేదన్నారు. ఫీజ్ రీయంబర్స్ మెంట్ ను దాదాపు 5 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ నాశనం చేశారని అన్నారు. సకాలంలో ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యం విద్యార్థులకు నోటీసులు పంపిస్తున్నారు. పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ రద్దు చేయడంతోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారన్నారు. కేవలం ఎన్నికలు దగ్గరపడుతున్నాయి కాబట్టి ప్రజలను మళ్లీ మోసగించేందుకు పథకాలు, పత్రికా ప్రకటనలు ఇస్తున్నారన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో గిరిజన విద్యార్థిని మృతి

(మొదటిపేజీ తరువాయి)

లోని పిహెచ్ సి కి తీసుకెళ్ళారు. వైద్యులు పరీక్షించి జ్వరం అని మందులిచ్చి పంపించేశారు.గురువారం బాలిక ఆరోగ్యం మరింత క్షీణించడంతో పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులను రప్పించి సిబ్బందిని తోడు ఇచ్చి రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్లేట్ లెట్స్ పడిపోయాయని గుర్తించిన వైద్యులు పాపని మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేసి తరలించారు.కాకినాడ ఆసుపత్రిలో కాజువాలిటీలో వైద్యులు పట్టించుకోక పోవటం, సకాలంలో వైద్యం అందక పోవటం, అప్పటికే రక్త కణాలు సంఖ్య పడిపోవడం తో వైద్యులు చికిత్స ప్రారంభిం చకుండానే విద్యార్థిని మృత్యువు ఒడిలోకి చేరింది.మృతురాలు ఈశ్వరీదేవీ తండ్రి చిన్నారావు తల్లి సన్యాసమ్మ కు ముగ్గురు ఆడపిల్లలు సంతానం అందులో రెండోది ఈశ్వరీదేవీ.ఈ సంఘటనతో తల్లిదండ్రు లు కుటుంబ సభ్యులు భోరున విలపిస్తున్నారు.తాజా సంఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకుంటున్నాయి. వార్డెన్ హెచ్ఎంలపై చర్యలకు మాజీ ఎమ్మెల్యే వంతల డిమాండ్.: గిరిజన విద్యార్థినీ మృతి కి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యమే కారణమని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఆరోపించారు. శుక్రవారం మృతురాలు స్వగ్రామం కచ్చులూరు వెళ్ళి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు గిరిజన విద్యార్థినీ ఆరోగ్యం క్షీణిస్తే దగ్గర ఉండి చూసుకోవాల్సిన వార్డెన్, హెచ్ ఎం లు వంటమనిషి వాచ్ మెన్ లను కూడా పంపి విద్యార్థినీ పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించారని విమర్శించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## చంచల్‌గూడ జైలుకు వివేకా హత్యకేసు నిందితులు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ముగ్గురు నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. నాంపల్లిలోని సీబీఐ కోర్టులో ఐదుగురు నిందితులను అధికారులు హాజరుపర్చారు. ఏ2 సునీల్ యాదవ్, ఏ3 ఉమాశంకర్‌రెడ్డి, ఏ5 దేవిరెడ్డి శివశంకర్లను కడప జైలు నుంచి వాహనాల్లో హైదరాబాద్ తీసుకొచ్చారు. బెయిల్‌పై ఉన్న ఏ1 ఎర్ర గంగిరెడ్డితో పాటు సీబీఐకి అప్రూవర్గా మారిన ఏ4 దస్తగిరి కోర్టుకు వచ్చారు. ఐదుగురిని న్యాయస్థానం విచారించింది. ఆ తర్వాత రిమాండ్ ఖైదీలుగా ఉన్న ముగ్గురికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ మార్చి 10వ తేదీకి విచారణ వాయిదా వేసింది. ఏ5గా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి కడప కోర్టులో ఈనెల 16న కేసు ఉందని ఆయన తరపు న్యాయవాది సీబీఐ కోర్టు దృష్టికి తెచ్చారు. అనుమతి కోసం పిటిషన్ వేయాలని న్యాయమూర్తి సూచించారు. ముగ్గురు నిందితులను పోలీసు భద్రత మధ్య చంచల్ గూడ జైలుకు తరలించారు. వివేకా హత్యకేసును సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నాంపల్లిలోని సీబీఐ కోర్టు విచారణకు స్వీకరించింది. సీబీఐ కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత తొలిసారి ఐదుగురు నిందితులు కోర్టు ఎదుట హాజరయ్యారు. రిమాండ్ ఖైదీలుగా ఉన్న ముగ్గురు నిందితులు కడప జైలులో ఉన్నప్పటికీ.. ప్రస్తుతం నాంపల్లి సీబీఐ కోర్టు విచారణ చేపట్టినందున ముగ్గురినీ చంచలగూడ జైలుకు రిమాండ్‌కు తరలించారు.

# లోకేశ్ యువ 'గంగాళం' అట్టర్ ఫ్లాప్

తాడేపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): లోకేశ్ యువ'గంగాళం' అట్టర్ ఫ్లాప్ అయ్యిందని, దాన్ని కప్పిపుచ్చుకునేందుకే టీడీపీ నేతలు ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారని వైయస్ఆర్ సీపీ సంయుక్త కార్యదర్శి కారు మూరి వెంకటరెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం కారుమూరి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడారు.

### అమరావతిని రాజధాని చేసే హక్కు బాబుకు ఎవరిచ్చారు?

ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు చాలా రోజుల తర్వాత మీడియా ముందుకొచ్చి ముఖ్యమంత్రిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన తన అక్కసును వెళ్లగక్కాడు. అతని మాటలు చూస్తే.. వికేంద్రీకరణ జరగకూడదని, మళ్ళీ ఒక చోటే అభివృద్ధి అంతా కేంద్రీకృతం కావాలని చంద్రబాబు భావిస్తున్నట్టు ఉంది. 13 జిల్లాలుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ 26 జిల్లాలుగా మారకూడదని బాబు భావిస్తున్నాడా?. మీరు, మీ బినామీలు అమరావతిలో కొనుగోలు చేసిన భూముల ధరలు పెంచుకునేందుకు, శివరామకృష్ణయ్య కమిటీ నివేదికను పూర్తిగా పక్కకు తోసేసి, మొక్కుబడిగా నారాయణ కమిటీ వేసి, ఎవరికీ ఇష్టం లేకపోయినా అమరావతిలో కుట్రపూరితంగా రాజధాని ఏర్పాటు చేశారు. మూడు పంటలు పండే భూములను రైతుల నుంచి బలవంతంగా లాక్కున్న విషయం జగద్వితం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాంతీయ వాదం బలంగా ఉంది. అందువల్లే రాష్ట్రం రెండుగా విడిపోయింది. మళ్ళీ ఆ పరిస్థితి ఆంధ్రప్రదేశ్ కు రాకూడదనే జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత, శివరామకృష్ణయ్య కమిటీ, శ్రీ కృష్ణ కమిటీ, బోస్టన్ కన్సల్టెన్సీ, జీఎన్‌రావు కమిటీ.. ఇలా నిపుణుల కమిటీలు ఇచ్చిన నివేదికల ఆధారంగా, రాష్ట్ర విశాల హితాన్ని దృష్టిలో ఉంచుకుని మూడు రాజధానులను నిర్ణయించారు. గతం తాలూకూ చేదు అనుభవాల దృష్ట్యా ఇప్పటికే విడిపోయి నష్టపోయామని, మరో విభజన రాకూడదన్న దూరదృష్టితో మూడు రాజధానుల చట్టం తెస్తే, దాన్ని ఎలాగైనా తిరస్కరించడానికి మీరు చేస్తున్న కుట్రలు గమనించిన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల జనం మిమ్మల్ని అసహ్యించుకుంటున్న మాట నిజం కాదా చెప్పండి. మూడు రాజధానులు చేసే హక్కు జగన్‌కి లేదని బాబు తీర్మానిస్తున్నాడు. మరి అమరావతిని రాజధానిని చేసే హక్కు మీకెవరిచ్చారు.

### జాతీయ స్థాయి బ్రోకర్ చంద్రబాబే

ఇక ఈ యువగంగాళం పాదయాత్రకు జనం రావడం లేదని, అతని తండ్రి చంద్రబాబు ప్రెస్ మీట్ పెట్టి మరీ జగన్‌ని, మా పార్టీ ఎంపీలను తిట్టాడు. రాజ్యసభ ఎంపీలు ముగ్గురు పరిమళ్నత్వానీ, నిరంజన్ రెడ్డి, కృష్ణయ్యలను బ్రోకర్లని నిందించాడు. చంద్రబాబుకంటే పెద్ద బ్రోకర్ ఎవరన్నా ఉన్నారా.. ?. చంద్రబాబే జాతీయ స్థాయిలో పెద్ద బ్రోకర్ కాదా? ఓ రెండు మూడు దశాబ్దాల వెనక్కి వెళ్తే ఇన్ని పత్రికలు, ఛానళ్లు లేవు కనుక ఈనాడు ఏం రాసినా అదే వేదమై కూర్చుంది. ఆ రోజులు పోయాయి. బాబు చేసిన బ్రోకర్ పనులకు, మద్యం, మగువ, డబ్బును ఎరవేసి చేసిన పనులపై కనుక దర్యాప్తు చేస్తే ఆయనకు వెయ్యేళ్ళు శిక్ష పడితీరుతుందన్నారు.

## డబుల్ ధమాకా

(మొదటిపేజీ తరువాయి)

మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నారాయణ్ రణే, రాందాస్ అథవాలే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. గతంలో ఎంపీలు తమ పరిధిలోని రైల్వే స్టేషన్లలో రైళ్లను ఒకట్రెండు నిమిషాల పాటు నిలపాలంటూ లేఖలు రాసేవారని.. కానీ ఇప్పుడు వందే భారత్ రైళ్ల కోసం డిమాండ్లు చేస్తున్నారన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ మధ్యతరగతి ప్రజల్ని బలోపేతం చేసేదిగా ఉందన్నారు. యూపీయే హాయంలో పన్నులతో పోలిస్తే తమ బడ్జెట్ జీరో ట్యాక్సా ఉంటూ వేతన జీవులు, వ్యాపారాలు చేసుకొనే మధ్యతరగతి ప్రజల్ని సంతోషపరిచేలా ఉందని అన్నారు. ముంబయి రైల్వే స్టేషన్ నుంచి పుణెకు కేవలం మూడు గంటల వ్యవధిలోనే వందే భారత్ రైలు చేరుకోనుంది. అలాగే, షిర్డీకి 6 గంటలు, షోలాపూర్కు 5.30 గంటల్లో ప్రయాణికులు ఇకపై చేరుకోవచ్చు. ముంబయి–షిర్డీ రైలు ఉదయం 6.20 గంటలకు ముంబయిలో బయల్దేరి షిర్డీకి ఉదయం 11.40 గంటలకు చేరుకుంటుంది. ఆ తర్వాత షిర్డీలో సాయంత్రం 5.25 గంటలకు బయల్దేరి తిరిగి ముంబయి నగరానికి రాత్రి 10.50 గంటలకు చేరుకుంటుంది. ముంబయి–పుణె–సోలాపూర్ వందే భారత్ రైలు ముంబయిలో సాయంత్రం 4.05 గంటలకు బయల్దేరి.. రాత్రి 7.10 గంటలకు పుణె చేరుకుంటుంది. అక్కడి నుంచి రాత్రి 10.40 గంటలకు షోలాపూర్ వెళ్తుంది. తిరిగి షోలాపూర్లో ఉదయాన్నే 6.05 గంటలకు బయల్దేరి ఉదయం 9.20 గంటలకు పుణె; మధ్యాహ్నం 12.35 గంటలకు ముంబయికి చేరుకుంటుంది. దేశంలో ఇప్పటివరకు ఎనిమిది వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పట్టాలు ఎక్కాయి. తాజాగా ప్రారంభమైన రెండు రైళ్లతో ఆ సంఖ్య 10కి చేరింది. వీటిలో ముంబయి–షోలాపూర్ వందే భారత్ రైలు తొమ్మిదోది కాగా.. ముంబయి–సాయినగర్ షిర్డీ వందే భారత్ రైలు పదోది. మహారాష్ట్రలోని నాసిక్, త్రయంబకేశ్వర్, షిర్డీ, శని సింగనాపూర్ తదితర ఆధ్యాత్మిక క్షేత్రాలకు కనెక్టివిటీని పెంచనుంది.

## కాపులు ఎటు ఉంటే అధికారం అటే

(మొదటిపేజీ తరువాయి)

ఆధారంగా చేసుకుని రాష్ట్రంలో ఓబీసీ కోటాలో కాపులకు రిజర్వేషన్లు ఇప్పిస్తే బాగుంటుందని తెలిపారు. 1994లో కాపుల స్కాలర్ షిప్‌లకు సంబంధించి కోట్ల విజయభాస్కర రెడ్డి జీవో ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఆయన బీసీ సంక్షేమ శాఖ తరపున జీవో ఇవ్వటంతో అమలు కాలేదన్నారు. వైఎస్ఆర్ సీఎంగా ఉండగా కాపు రిజర్వేషన్ అంశం తెరపైకి వచ్చిందని తెలిపారు. కాపుల సామాజిక ఆర్థిక సర్వే కోసం వైఎస్ చర్యలు చేపట్టారన్నారు. చంద్రబాబు హయాంలో ఈబీసీ కోటాలో కాపులకు రిజర్వేషన్లు వచ్చేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. కాపులకు రిజర్వేషన్ల అంశాన్ని చంద్రబాబు పూర్తి చేశారని చెప్పుకొచ్చారు. కాపుల సంక్షేమం కోసం సిన్సియర్‌గా పని చేసింది పి.శివ శంకర్, మిరియాల వెంకట్రావు చిత్తశుద్ధితో పని చేశారని తెలిపారు. కాపులకు రాజకీయ దిశ నిర్దేశిరచే శక్తి తనలో లేదని కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## రైళ్లలో అత్యవసర మందులతో ఫస్ట్ ఎయిడ్

(మొదటిపేజీ తరువాయి)

చేసినట్లు మంత్రి తెలిపారు. ఫస్ట్ ఎయిడ్ సేవలు అందించే రైల్వే సిబ్బందికి ఎప్పటికప్పుడు రిఫ్రెషర్ కోర్సులు నిర్వహి స్తున్నట్లు చెప్పారు. అలాగే రైల్వే స్టేషన్కు సమీపాన ఉన్న ఆస్పత్రులు, అక్కడ పని చేసే వైద్యుల, వారి మొబైల్ నంబర్లతో కూడిన జాబితాను రైల్వే స్టేషన్లలో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అస్వస్థతకు గురైన లేదా గాయపడిన ప్రయాణికుడిని ఆస్పత్రికి తరలించేందుకు రైల్వే, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ ఆస్పత్రుల అంబులెన్స్ సర్వీసులను కూడా అందుబాటులో ఉంచినట్లు మంత్రి పేర్కొన్నారు.

**బీఐఎస్ ఆమోదం లేని బొమ్మల తయారీపై చర్యలు**

బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) ఆమోదం లేకుండా బొమ్మలు తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు శుక్రవారం రాజ్యసభలో వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు వినియోగదారుల వ్యవహారాల సహాయ మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి చెప్పారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్న బీఐఎస్ మార్క్ లేని బొమ్మలు పిల్లల ఆరోగ్యానికి ఎలాంటి చేటు కలిగిస్తున్నవో ప్రభుత్వం మదింపు చేస్తోందా అన్న ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ బీఐఎస్ ఆమోదం లేకుండా బొమ్మలు తయారు చేస్తున్న వారిపై తరచుగా దాడులు నిర్వహిస్తూ జరిమానాలు విధిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పోలవరం ఆలస్యం

(మొదటిపేజీ తరువాయి)

అంబటి రాంబాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైందన్నారు. కాఫర్ డ్యామ్ పనులను గత ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన కాఫర్డ్యామ్ ఎత్తు పెంచామని చెప్పారు. చంద్రబాబు అనాలోచని నిర్ణయాలు, తొందరపాటు చర్యలతో పోలవరం ప్రాజెక్టులో సమస్యలు తలెత్తాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిధులు సకాలంలో నిధులు విడుదల చేయకపోయినా ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి అంబటి రాంబాబు చెప్పారు.

## సురుటుపల్లి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభం

సత్యవేడు సీనియర్ జర్నలిస్ట్ రామచంద్రయ్య



తిరుపతి, ఫిబ్రవరి 10, మనం న్యూస్: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అటహాసంగా ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా తొలిరోజు శుక్రవారం ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి( మునిచంద్రశేఖర్ రెడ్డి) ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ గ్రామ దేవత పూజలను ఘనంగా నిర్వహించారు.ఈ క్రమంలో ఉదయం ఏడు గంటలకు గ్రామ దేవత పొన్నెమ్మకు విశేషాలంకరణ చేయడంతో పాటు అభిషేకం నిర్వహించారు.తదనంతరం పొన్నెమ్మ దేవతకు విశేష మహా సంకల్పం మహా దీపారాధన చేశారు.పొన్నెమ్మ అమ్మవారి పూజా కార్యక్రమంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి సురుటుపల్లి గ్రామస్తులు( భక్తులు) పాల్గొనడంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రారంభం కన్నుల విందుగా జరిగింది.తదుపరి ఉదయం 9 గంటలకు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి అభిషేకం, సాయంత్రం నాలుగు గంటలకు వాస్తు శాంతి, అంకురాషణం,రాత్రి 7 గంటలకు మూషిక వాహనంపై గ్రామ దేవత పొన్నెమ్మ ఊరేగింపు జరగనుంది. ఉభయదారులుగా సురుటుపల్లి గ్రామస్తులు వ్యవహరించనున్నారు.ఈ కార్యక్రమంలో సురుటపల్లి ధర్మకర్తల మండలి సభ్యులు సురేష్,ఆనంద్,ముని వేలు,చిత్ర, సత్య,ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు బాలిరెడ్డి రాధాకృష్ణారెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి పుత్తూరు శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వానం పత్రిక



తిరుపతి, ఫిబ్రవరి 10, మనం న్యూస్: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి రోజాకి పుత్తూరు శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి దేవస్థానము మహాశివ రాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను శుక్రవారం అందజేశారు.నగరి లోని మంత్రి నివాసంలో సదాశివకోన స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ మరియు సభ్యులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను గౌరవ పూర్వకంగా ఆర్.కె.రోజాకి అందచేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో లబ్ధి పొందేందుకే వైసీపీ పెద్దల జాబ్ మేళా



మదనపల్లి, ఫిబ్రవరి 10, మనం న్యూస్: మదనపల్లి నియోజకవర్గ పరిధిలో నేడు వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కేవలం ఎమ్మెల్సీ ఎన్నికలలో లబ్ది పొందేందుకేనని తెలుగుయువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ్ విమర్శించారురాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేసి ఉంటే నేడు అంత మంది నిరుద్యోగులు ఎందుకు వస్తారని విమర్శించారు. జాబ్ మేళాకు వచ్చిన నిరుద్యోగులను త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరడం దుర్మార్గమని అన్నారు.. నేటి జరిగిన జాబ్ మేళ లో కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంతమంది నిరుద్యోగులకుఉద్యోగాలు ఇచ్చారు బహిరంగంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ్, ప్రధాన కార్యదర్శి భావజాన్, టౌన్ తెలుగు అధ్యక్షుడు ప్రణయ్, అధికార ప్రతినిధి శివకృష్ణ, పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్య నేరం



బుచ్చినాయుడు కండ్రిగ, ఫిబ్రవరి 10, మనం న్యూస్: మండలంలోని లక్ష్మీపురం గిరిజన కాలనీలో ప్రజా ప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం బాల్య వివాహాల చట్టరీత్య నేరం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి కు 18 సంవత్సరాలు, యువకుడకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలన్నారు. బాల్య వివాహంపై కలిగే నష్టాలను, అనర్ధాలను వారికి వివరించారు. దానికి వ్యతిరేకంగా బాల్య వివాహం నిర్వహిస్తే ఒక లక్ష రూపాయల జరిమాణంతోపాటు, రెండు సంవత్సరములు జైలు శిక్ష తోపాటు నాన్ బెల్ విధిస్తున్నట్లు వారి తెలిపారు. అనంతరం మహిళ పోలీస్ కాంచన మాట్లాడుతూ అమ్మాయి 18 సంవత్సరాల , అబ్బాయికి 21 సంవత్సరాలు ఉండి ఇద్దరూ పదో తరగతి పాస్ అయి ఉంటే ఆంధ్ర ప్రభుత్వం పెళ్ళికానుక లక్ష రూపాయలు అందిస్తున్నట్లు వారి తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు కనీసం విద్య అర్హత డిగ్రీ చదివి ఉండవలెనని ఆమె తెలిపారు. వివాహంపై సమస్యలను అంతటి తానే పరిష్కరించుకోగలిగే శక్తి వారికి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రగతి ట్రస్ట్ సభ్యులు రాజారావు, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట రీత్యా నేరం...

-అతిక్రమించినవారి పై చర్యలు తప్పవు

-పిసి అండ్ పిఎన్‌డిటి యాక్ట్ ను సమర్థవంతంగా అమలుపరుద్దాం

-ఆడబిడ్డలను రక్షించుకుందాం . . స్త్రీ పురుష నిష్పత్తిని కాపాడుకుందాం

-జాయింట్ కలెక్టర్



చిత్తూరు, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుట చట్ట రీత్యా నేరమని, ఈ చట్టాన్ని అతిక్రమించే వారి పై చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మల్టి మెంబరు అప్రోప్రియేట్ అథారిటి మరియు జిల్లా అడ్వైజరి కమిటి మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డి ఎం అండ్ హెచ్ ఓ/(పిసి అండ్ పిఎన్‌డిటి) సెక్రటరి డా.ఎన్.రాజశేఖర్, (పిసి అండ్ పిఎన్ డిటి) జిల్లా నోడల్ అధికారి డా.పి.రవిరాజులు పాల్గొన్నారు. ఈ సమావే శంలో జేసి మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, అలా అతిక్రమించే వారి పై చట్ట రీత్యా చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలో పిసి అండ్ పిఎన్‌డిటిని సమర్థవం తంగా అమలు పరచాలని, అడ బిడ్డ లని రక్షించాలని తెలిపారు. స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా ఉండాలని తెలిపారు. వైద్య మరియు ఆరోగ్య శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో బాల్యవివాహాలు జరగకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. గైనకాలజిస్ట్ ప్రిస్కిప్షన్ లేకుండా అబార్షన్ మందులు అమ్ముచున్న పార్మకాలజి ఏజెన్సీలు మరియు మందుల షాపులపై తనిఖీలు చేసి అమ్ముచున్న వారిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని డ్రగ్ కంట్రోల్ అధికారిణి గారిని ఆదేశించారు. చట్టం ఒక ప్రత్యేకమైన చట్టమని ఇది మహిళల యొక్క జీవితంతో ముడిపడి ఉంటుందని, అందుకే ఈ చట్టంలో ఉన్న అన్నీ ప్రభుత్వ విభాగాల అధిపతులు మరియు స్టేక్ హోల్డర్స్ నియమించడం జరిగిందనన్నారు. స్కానింగ్ కేంద్రములను నిర్వహిస్తున్న వైద్యులు మరియు యాజమాన్యం వారు ఎంతో భాద్యతగా పనిచేయాలని అలాగే పిసి అండ్ పిఎన్‌డిటి చట్టంపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సేవ్ ది చైల్డ్, బేటి బచావో- బేటి పడావో కార్యక్ర మముల ద్వారా సమాజంలో ప్రజలకు లింగ నిష్పత్తి (సెక్స్ రేషియో)పై, లింగ వ్యత్యాస అసమానతలపై అవగాహన కల్పించాలని, లింగ వివక్ష చూపరాదని, ఆడపిల్లల యొక్క ప్రాధాన్యతను అందరికి తెలియజేయాలని, సమాజంలో స్త్రీ యొక్క పాత్రపై సభలు సమావేశాలు అవగాహన సదస్సులు, గ్రూపు మీటింగ్స్ ఏర్పాటు చేసి రాచీరా చట్టంలోని ప్రాధాన్యతలు, అందులో అమలు చేయుచున్న శిక్షల గురించి తెలియజేయాలని ప్రాజెక్టు డైరెక్టర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారిని ఆదేశించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ పిసి అండ్ పిఎన్‌డిటి చట్టంపై నిబద్ధతతో పనిచేసి జిల్లాలో చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేలా అన్నీ విభాగాల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ జిల్లాలో 65 స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలోని నాలుగు డివిజన్ల పరిధిలో ప్రత్యేక అధికారుల ద్వారా బృందాలను ఏర్పాటు చేసి నిర్దేశించబడిన ప్రణాళికల ప్రకారము స్కానింగ్ కేంద్రాలపై తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పిసి అండ్ పిఎన్‌డిటి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఆడపిల్లల శాతాన్ని పెంచడం మరియు ఆడపిల్లల యొక్క ప్రాధాన్యతను సమాజానికి తెలియజేయడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జిల్లాలోని అన్నీ సచివాలయ పరిధిలో సచివాలయ కార్యదర్శులు, మహిళా పోలిసుల, వాలంటీర్ల, ఆశా మరియు అంగన్ కార్యకర్తలకు పిసి అండ్ పిఎన్‌డిటి చట్టంపై సంబంధిత మండల స్థాయి వైద్యాధికారులు మరియు అనుబంధ శాఖ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ సమా వేశంలో ఐ సి డి ఎస్ పీడీ నాగ శైలజ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా.హరినాద రెడ్డి, డా.సుదర్శన్ డిసి- ఆర్ బిఎస్ కె,ఇతర సంబంధింత అధికా రులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 20న బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర ముగింపు సభ

- కరపత్రాల ఆవిష్కరణ



రామసముద్రం, ఫిబ్రవరి 10, మనం న్యూస్: రామసముద్రం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మదనపల్లిలో ఈనెల 20వ తేదీన జరగబోవు బహుజన రాజ్యాధికార చైతన్య యాత్రకు సంబంధించిన బహిరంగ సభ కరపత్రాలను బిఎస్పీ రామసముద్రం మండల నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమా ర్పాల్గొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జనవరి 26వ తేదీన పాడేరు నియోజకవర్గంలో మొదలైన బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటిస్తూ ఈనెల అనగా ఫిబ్రవరి 20 వ తేదిన మదనపల్లిలో ముగుస్తుంది.ఈ సందర్భంగా ముగింపు సభ ఫిబ్రవరి 20 మదనపల్లి పట్టణంలోని మిషన్ కాంపౌండ్ యందు జరుగుతుందని బిఎస్పీ నాయకులు తెలియజేశారు.రాజ్యాధికార చైతన్య యాత్ర మదనపల్లి పట్టణంలోని టిప్పు సుల్తాన్ గ్రౌండ్ నుండి సాయంత్రం 4 గంటలకు భారీ ర్యాలీగా మొదలయ్యి అనంతరం మదనపల్లి పట్టణంలో లోని మిషన్ కాంపౌండ్ యందు సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలియజేశారు. ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా బీఎస్పీ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ మరియు రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతి మరియు రాష్ట్ర కమిటీ విచ్చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఎస్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ, బహుజనులు ఏ రంగంలోనూ ముందుకు పోకపోవడానికి ప్రధాన కారణం రాజ్యాధికారమే అని,రాజ్యాధికారం ద్వారానే బహుజనుల అభివృద్ధి బహుజన బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర చేపట్టి బహుజనులలో రాజ్యాధికార చైతన్యం నింపడం కోసం బీఎస్పీ పని చేస్తుందని తెలియజేశారు.ఈ సందర్భంగా మదనపల్లి పట్టణంలోకి ఈనెల ఫిబ్రవరి 20 తేదీన వచ్చే రాజ్యాధికార యాత్రలో మదనపల్లి నియోజకవర్గ బహుజన ప్రజలు ప్రజాస్వామిక వాదులంతా ఏకతాటిపై బహుజన రాజ్యాధికార యాత్రకు సంబంధించిన ర్యాలీ మరియు ముగింపు సభకు విచ్చేసి సభను విజయవంతం చేయాల్సిందిగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు పార్థసారథి, రామసముద్రం మండల నాయకులు కరాటే రామచంద్ర , యంబాడి రామచంద్ర ,ఎక్స్ ఎంపీటీసీ హనుమప్ప ,బీసీ నాయకులు రమణప్ప ,అచ్యుతరావు , యంబాడీ సుబ్రహ్మణ్యం ,రవి, చంద్రప్ప బి ఎస్ పి మదనపల్లి నాయకులు రమణ ,గంగాధర్ ,హరి తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు,

# లెసన్ ప్లాన్ విధానంతో భోదన జరగాలి

- జిల్లా కలెక్టర్



తిరుపతిటౌన్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: మంచి సమాజ నిర్మాతలు ఉపా. ద్యాయు లేనని , విద్యార్థులను పట్టించు కోక పోతే జీవితంలో వారు పైకి రారని గుర్తించాలని, వారికి విద్యలో కాన్ఫిడెన్స్ నింపాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ నందు జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులతో ప్రధానోపాధ్యాయులతో, కళాశాలల ప్రిన్సిపల్ తో, జిల్లా కలెక్టర్ సమావేశమై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్దే అని , ఏ వృత్తిలో లేని గౌరవం ఉపాధ్యాయులకు దక్కుతుందని అన్నారు. నేను టీచర్‌గా పనిచేసి ఆ తరువాత , పలు ఉద్యోగాలు చేసి ఐ.ఎఎస్‌గా జిల్లా కలెక్టర్ అయ్యానని అన్నారు. ప్రపంచంలో అత్యధిక సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తరుణంలో విద్యాశాఖలో పలుమార్పులు రావడం, యాప్ లు రావడం జరిగిందని సాకేంతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని అన్నారు. విద్యా బోధన అనేది ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్ అనుసరించి మనస్ఫూర్తిగా బోధించగలిగితే విద్యార్థులు మిమ్ములను గుర్తుపెట్టుకుంటారని, ఎక్కడ కనిపించినా గౌరవం ఇస్తారని ఇది ఎవరికీ దక్కదని అన్నారు. అందులో డల్ స్టూడెంట్ లను చేరదీసి అర్థమయ్యేలా ఒకటికి రెండు సార్లు చెప్పగలిగితే, వారు ఉత్తీర్ణత సాధించగలిగితే మీకు జీవితాంతం మరింత గౌరవం ఇస్తారనేది నిజం అన్నారు. గత సంవత్సరం తిరుపతి జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణత 58% మాత్రమేనని ఈ ఏడాది 100% వచ్చేలా విద్యార్థులను ప్రణాళిక బద్ధంగా తీర్చిదిద్దాలని, డల్ విద్యార్థి కూడా మీబోధనతో నేను కాపీ కొట్టకుండా పాస్ అవుతాననే భావన రావాలని సూచించారు. తెలివి తక్కువ విద్యార్థులను మోటివేట్ చేయగలిగితే వారు పాస్ కాగల అవకాశం ఉంటుందని, అందుకే లెసన్ ప్లాన్ అన్నది మనం అనుసరించాల్సి ఉంటుందని అనుకున్న ఉత్తీర్ణత సాధించగలమని అన్నారు. సి. డి. కేటగిరి విద్యార్థులకు మరో గంట పాటు విద్యా బోధన ఇవ్వగలగాలని అది కూడా వారికి అర్థమయ్యే రీతిలో, వారిలో మేము చదువు కుంటామనే భావన కలిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు బై-జుస్ టాబ్ ల వినియోగం పూర్తిస్థాయిలో రావాలని, ఇందులో ఉపాధ్యాయులు కూడా పూర్తిగా ఒకటికి రెండుసార్లు చదివి అర్థం చేసుకోగలిగితే తొమ్మిది, పది తరగతుల బోధన సులభతరం అవుతుందని అన్నారు. స్పోకన్ ఇంగ్లీష్ పై దృష్టి పెట్టి రోజుకొక పదం, ఒక చిన్న స్కిట్ వారివద్ద చేయగలిగితే కమ్యునికేషన్ స్కిల్స్ పెరుగుతాయని అన్నారు. ఎక్కువగా కమ్యునికేషన్ స్కిల్స్ లేకనే గ్రామీణ విద్యార్థులు అనుకున్న గోల్ సాధించలేక పోతున్నారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు మనంఏమాత్రం తీసిపోమని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో పరీక్షలు రాసి, ఎంతో అనుభవంతో వచ్చిన వారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో బట్టి విద్యా బోధన వల్ల కొంతమంది మొదటి ర్యాంకులు సాధిస్తే, మరి కొంతమంది పూర్తిగా వెనకబడి ఉంటారని అలా కాకూడదని ప్రతిదీ అర్థమయ్యేలా మనం పిల్లలకు దగ్గరగా ఉండి బోధన చేయగలగాలని సూచించారు. పోషకాహార లోపంగల పిల్లల కోసం ప్రత్యేక దృష్టి పెట్టి మనం ప్రస్తుతం ఇస్తున్న గోరుముద్దతో పాటు వారికి అదనంగా దాతల సాయంతో వైద్య సిబ్బంది సూచనల మేరకు మన పిల్లలనే భావనతో అందించగలగాలని , అవసరమైతే నన్ను సంప్రదించాలని అన్నారు. పౌష్టికాహార లోపం పిల్లలు మనం చెప్పే పాఠాలను శక్తి లేనందున వినలేరని అందువల్లే వెనుకబడతారని అన్నారు. తన పర్యటనలో వెంకటగిరి బి సి రెసిడెన్షియల్ స్కూల్లో ఉన్న 640 మంది విద్యార్థులు పౌష్టికాహార లోపాలు ఉన్నవారని గుర్తించిన ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్థానికంగా సంప్రదించి అదనపు పౌష్టికాహారం గుడ్డు, చిక్కిలు అందించడంతో నేడు పూర్తిగా పౌష్టికాహార లోపం నుండి కేవలం 45 రోజులలో బయటపడ్డారని ఈ సందర్భంగా ఆమెను అభినందిస్తున్నానని అన్నారు. ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు కూడా బై జ్యూస్ ట్యాబ్ లను అందించాలని డి.ఈ.ఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఇ ఓ శేఖర్, డిల్లీ పబ్లిక్ స్కూల్ ఎ ఓ , జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉప విద్యా శాఖ అధికారులు, ప్రిన్సిపల్‌లు పాల్గొన్నారు.



## 13న రూ.300 ఎస్ఈడి టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల

తిరుమల, ఫిబ్రవరి 10, మనం న్యూస్: తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి ఫిబ్రవరి 22 నుంచి 28వ తేదీ వరకు రూ.300/- టికెట్ల ఆన్లైన్ కోటాను ఫిబ్రవరి 13న ఉదయం 9 గంటలకు టిటిడి విడుదల చేయనుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆన్లైన్లో టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది...

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్



కాణిపాకం, ఫిబ్రవరి 10, మనం న్యూస్: శ్రీ స్వామివారి దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి, స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసిన దేవస్థానం చైర్మన్ శ్రీ మోహన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సూపరెడ్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు ఉన్నారు.

## 'మనం' కు స్పందించిన అధికారులు





తొట్టంబేడు, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : మండలంలోని పెద్ద సింగమాల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా చెత్త దిబ్బలు రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని మనం దిన పత్రికలో కథనం ప్రచురించడంతో అధికారులు స్పందించి ప్రోక్లైన్ సహాయ ంతో చెత్తను తొలగించి,పారిశుద్ధ కార్మికులచే సక్రిగేషన్ చేసి తడి చెత్త,పొడి చెత్త,ప్లాస్టిక్ వేరు చేయడం జరిగి ంది.సకాలంలో స్పందించి చెత్త దెబ్బలను తొలగించినందుకు గ్రామస్తులు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## భూస్థితిని దాచి అక్రమంగా పట్టాదారు పాసు బుక్కు..!!

- అనర్హులకు డీసీ రిజర్వేషన్ భూమి సమర్పణ

- మరొకరికీ అమ్మకానికి యత్నాలు



కురబలకోట, ఫిబ్రవరి 10, మనం న్యూస్: ఓ ఆసామి ఏకంగా కోర్టునే ఏమార్చినట్లు సమాచారం. భూ స్థితిని దాచి కోర్టు ఆర్డర్ ద్వారా పట్టాదారు పాసు బుక్కు సాధించారు. రెవెన్యూ కూడా హైకోర్టు ఆదేశాలను అడ్డం పెట్టుకుని అక్రమార్కుడికి వన్ బీ, పట్టాదారు పాసు బుక్కు ఇచ్చేశారు. ఇప్పుడా భూమి విలువ కోట్లలో వుంది. మండలంలోని అంగళ్ళ సీటీఎం మార్గంలో 8.45 ఎకరాల విలువైన ఎస్సీ రిజర్వేషన్ భూమి వుంది. రెవెన్యూ రికార్డులలో కూడా డీసీ రిజర్వేషన్ భూమి అనే ఇప్పటికీ వుంది. ఒక వేళ ఈ భూమి చేతులు మారినా అది డీసీ కులాల వారే అర్హులు. ఇందుకు విరుద్ధంగా చట్టాల లోని కొన్ని లొసుగులను ఆపై కోర్టు ఆదేశాలు ఉన్నాయన్న కారణంగా అనర్హులకు వన్ బి, పట్టాదారుపాసుబుక్కు ఇవ్వడం వెనుక అవినీతి, అక్రమం జరిగినట్లు వెల్లడవుతోంది. రెవెన్యూ అధికారులు ప్రలోభాలకు ఆశ పడి వాస్తవాలను దాచి అక్రమాలకు దిగజారినట్లు వెల్లడవుతోంది. ఈ వ్యవహారంపై ప్లాన్ గా భూమి కొన్న వరదరాజ కుమార్ పాసు బుక్కుల కోసం హైకోర్టులో కేసు వేశారు. కొన్న భూమికి పట్టాదారు పాసు బుక్కులు ఇవ్వాలని రెవెన్యూ పై కేసు వేశారు. అయితే ఇది డీసీ రిజర్వేషన్ భూమి అన్న విషయం దాచి వాజ్యం వేసినట్లు సమాచారం. ఈ కేసులో ప్రత్యర్థి గట్టిగా లేకపోవడంతో సదరు భూమికి వన్ బీ, పాసుబుక్కులు ఇవ్వాలని హైకోర్టు కూడా ఉత్తర్వులు ఇచ్చింది. దీన్ని అడ్డం పెట్టుకుని రెవెన్యూ అధికారులు సదరు భూమికి పాసుబుక్కు ఇచ్చేశారు. ఈ భూమికి ఇలా పాసు బుక్కు ఇవ్వడం పై వివాదాస్పదంగా మారింది. అప్పట్లో నీలమయ్య తహశీల్దారుగా ఉన్నారు. ఇప్పుడు ఆయన మరో చోట డిప్యూటి కలెక్టర్ గా ఉన్నారు. ఆర్ఐ, వీఆర్వోకు ఇది డీసి రిజర్వేషన్ భూమి అని స్పష్టంగా తెలిసి కూడా హైకోర్టు ఉత్తర్వులను అడ్డం పెట్టుకుని అక్రమార్కుడికి దారాదత్తం చేశారు. భవిష్యత్తులో చర్యలు వచ్చినా కోర్టు ఉత్తర్వులను చూపించ వచ్చన్న ధీమాతో ప్రలోభాలకు ఆశపడి ధైర్యంగా ఈ పని చేసినట్లు రెవెన్యూ వర్గాలు భావిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అక్రమార్కుడికి డీసీ ల్యాండ్ ను కట్ట బెట్టడం పై ప్రస్తుత తహశీల్దారు ఎం.భీమేశ్వరరావును విచారించగా ఈ భూ వ్యవహారంపై నివేదికను జిల్లా కలెక్టర్ కు నివేదించినట్లు తెలిపారు. వారు తీసుకునే నిర్ణయంపై ఈ భూ పరిస్థితి ఆధారపడి ఉంటుందని తెలిపారు.

# జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదు రైతు దగా ప్రభుత్వం

**- విజయవాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్**



జగ్గయ్య పేట ఫిబ్రవరి 10 మనం న్యూస్: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి మూడేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కురుకుపోయారని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని ఇది రైతు ప్రభుత్వం కాదు రైతు దగా ప్రభుత్వమని విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని నెట్టెం రఘురాం నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు పంట నష్ట పరిహారం సున్నా వడ్డీ రుణాలు ధాన్యం కొనుగోలు రైతులకు యంత్ర పరికరాల పంపిణీలో విఫలం చెందాయన్నారు.రైతు భరోసాను రైతు దగా గా మార్చాలని ఆరోపించారు మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాళ్ళు బిగిస్తున్నారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి 4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామని ఇంతవరకు లేదని అన్నారు. ఆర్.బి.కె ల పేరుతో ఆర్భాటమే తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధాన్యం బకాయిలు పెట్టిన చరిత్ర జగన్ రెడ్డి దేనని అన్నారు రెండు వేల కోట్లకు పైగా రైతులకు ధాన్యం బకాయిలు ఉన్నాయని వారు అన్నారు. రాయలసీమ ఇతర మెట్ట ప్రాంతాల్లో వ్యవసాయానికి వరప్రదాయని అయిన డ్రిప్ ఇరిగేషన్ను ఈ ప్రభుత్వం అటకెక్కించిందని రాయితీపై అందించే సూక్ష్మ పోషకాల పంపిణీ నిలిపివేశారని అన్నారు. రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానానికి కౌలు రైతు ఆత్మహత్యలు రెండవ స్థానానికి ఎదిగింది అన్నారు. రైతు రుణమాఫీ అన్నదాత సుఖీభవ పథకాలను రద్దు చేశారని అదే చంద్రబాబు అధికారంలో ఉంటే ఈ పథకాల కింద రైతులకు డబ్బులు వచ్చేవని అన్నారు జగన్మోహన్ రెడ్డి ఇస్తున్నది కేవలం 37,500 మాత్రమేనని 67,500 ఇస్తున్నట్లు అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించేందుకు మార్కెట్ ఇన్ వర్షన్ స్కీమ్ కింద వివిధ పంట ఉత్పత్తులు 9.27 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారని కుగాను 3556 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. ధరల పెరుగుదల దుబారా అవినీతి అప్పుల వల్ల ఒక్కో రైతుపై రెండు లక్షల రూపాయల భారం పడిందని అన్నారు.

చంద్రన్నపాలన లో ఐదేళ్లలో 0 వడ్డీకి 17 19.36 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఇప్పుడుఏ లాంటి లబ్ధి లేదని రైతు రథం ఎన్టీఆర్ జలసిరి పంట కుంటలు నీరు చెట్టు వంటి పథకాలను రద్దు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొట్టూరు సత్యనారాయణ ప్రసాద్ జిల్లా తెలుగు రైతు అధికార ప్రతినిధి తాళ్లూరు వెంకటేశ్వర్లు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కానూరు కిషోర్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు ఎలమంచిలి రాఘవేంద్రరావు మైనేని రాధాకృష్ణ గింజపల్లి రమేష్ ధూళిపాళ్ల లక్ష్మణరావు యానాల గోపీచంద్ వెల్ది శ్రీనివాసరావు కసు కుర్తి శ్రీనివాసరావు సామినేని రామకృష్ణ కారుపాటి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ కేసుల నమోదు



జగ్గయ్యపేట ఫిబ్రవరి 10 మనం న్యూస్ : పట్టణం పట్టణంలో సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారి పైన అలానే ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణం చేస్తున్న వారి పైన పట్టణ ఎస్ఐ కెవి రామారావు దాడులు నిర్వహించి వారిపై కేసులు నమోదు చేశారు. పట్టణంలోని పలు సెంటర్లలో శుక్రవారం పట్టణ ఎస్ఐ కెవి రామారావు తన సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపుతున్న అలానే ముగ్గురేకి ప్రాణం చేస్తున్న 25 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిబంధనల అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఎస్ఐ రామారావు హెచ్చరించారు.

## రేపు చిత్ర కళా ప్రదర్శన



కాట్రేనికోన ఫిబ్రవరి 10 మనం న్యూస్ : కాట్రేనికోనకి చెందిన క్రియేటివ్ హారట్స్ ఫైన్ ఆరట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 12 వ తారీఖు ఆదివారం విజయవాడ బాలోత్సవ భవన్ వేదికగా తెలంగాణ మరియు అంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 45 మంది ప్రముఖ చిత్రకారులతో మాస్టర్ స్ట్రోక్ 2 పేరిట చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జవహర్లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆరట్స్ యూనివర్సిటీ రిజిష్టరర్ ప్రొఫెసర్ సుందర్ కుమార్ హైదరాబాద్, ప్రముఖ చిత్రకారులు డాకోజు శివప్రసాద్, శేషబ్రహ్మం, విజువల్ ఆరట్స్ చైర్మన్ సత్య శైలజ, కప్పగంతు రామకృష్ణ, కళా సాగర్ విచేయనునట్టు క్రియేటివ్ హారట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు అంజి ఆకొండి తెలిపారు... చిత్రకారులు..చిత్రకళా అభిమానులు అందరు విచ్చేసి ఈ చిత్రకళా ప్రదర్శనను విజయవంతం చేయవలసిందింగా అయన కోరారు

## 20లోపు పంట నమోదు చేయించుకోవాలి

ముమ్మిడివరం, ఫిబ్రవరి 10 మనం న్యూస్ : రబీ పంటకు పంట నమోదు కి సంబంధించి గ్రామ స్థాయి లో రైతు భరోసా కేంద్రం లో పంట నమోదు చేయడం జరుగుతుంది. కావున రైతులందరూ ఇంకనూ పంట నమోదు చేయించుకోవాల్సిన రైతులు పంట నమోదు మరియు పంట నమోదు చేయించుకున్న రైతులు ఈ కే వై సి (ఓటీపీ /వేలిముద్రలు ద్వారా పంట వివరాల ధృవీకరణ) ఫిబ్రవరి 20 లోపు పంట నమోదు మరియు పంట ధృవీకరణ చేయించుకోవాల్సినదిగా ముమ్మిడివరం మండలం వ్యవసాయ అధికారి ఎస్ ప్రశాంత్ కుమార్ శుక్రవారం తెలిపారు వైఎస్సార్ సున్నా వడ్డీ, పంట ఉత్పత్తుల కొనుగోలు, పంట నష్టం, పంటల భీమా, పంట ఋణాలు వంటి పథకాలు లబ్ది పొందాలంటే పంట నమోదు తప్పనిసరి కావున రైతుల పై విషయాలను గమనించి పంట నమోదు చేయించు కొనవలసినదిగా కోరుచున్నాము. ముమ్మిడివరం మండలంలో 6893 ఏకరాలలో వరి పంట సాగు చేయబడుతున్నది అని ఈ పంట నమోదు 4480 ఏకరాలు ఈ పంట నమోదు ప్రక్రియ పూర్తి అయ్యింది అని ఇంకా 2413 ఏకరలలో ఈ పంట నమోదు చేయాల్సి ఉంది అని ఈ నెల 15 వ తారీకులోపు రైతులు అందరూ కూడా తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని అయన తెలిపారు . ముమ్మిడివరం మండలము లోని కాలువ చివరి భూములకు నీటి ఎద్దడి లేకుండా వంతుల వారి విధానం పద్దతి ద్వారా సాగు నీటి సరఫరాను చేయుటకు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారని అయన తెలిపారు.

## అమెజాన్ డెలివరీ సర్వీస్‌తో విజయవంతమైన లాజిస్టిక్స్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న భార్యాభర్తలు

గాంధీనగర్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: అమెజాన్ డెలివరీ సర్వీస్ పార్టనర్ కార్యక్రమం ప్రదీప్, పూనమ్ వంటి వ్యక్తులు ఎంటర్ప్ర్యూనర్షిప్ను స్వీకరించేందుకు, తమ స్వంత లాజిస్టిక్స్ వ్యాపారాలను ఏర్పాటు చేసుకునేందుకు వీలు కల్పిస్తుంది. హైదరాబాద్కు చెందిన ఈ భార్యాభర్తలు, ఎఫ్2ఆర్ బిజినెస్ సహ వ్యవస్థాపకులు. అమెజాన్ యొక్క డెలివరీ సర్వీస్ పార్టనర్ ప్రోగ్రామ్తో వారు శక్తివంతమైన వ్యాపార నిర్వాహకులుగా ఎదిగారు. తమ వ్యాపారంలో విలువలను పొందుపరచడం, ఇంట్లో, పనిలో బాధ్యతలను పంచుకోవడం ద్వారా విజయాన్ని తమ ఖాతాలోకి వేసుకున్నారు. భారతదేశంలో అమెజాన్ లాజిస్టిక్స్ డైరెక్టర్ డాక్టర్ కరుణ శంకర్ పాండే ఈ సందర్భంగా మాట్లాడుతూ భార్యాభర్తలైన ప్రదీప్, పూనమ్ల జంట, చిన్న, మధ్యతరహా వ్యాపారానికి యజమానులుగా చక్కగా అభివృద్ధి చెందడం, అమెజాన్ డెలివరీ సర్వీస్ పార్టనర్ ప్రోగ్రామ్ నుంచి లబ్ధి పొందడం నాకు చాలా గర్వంగా ఉంది' అని అన్నారు.

## ఆలయాల వద్ద పోలీసు వారి సూచనలు పాటించండి

**జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ**

కలిదిండి, ఫిబ్రవరి 10, మనం న్యూస్: రాబోయే శివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని శివ ఆలయాల వద్ద పటిష్టభద్రత ఏర్పాట్లు చేస్తున్నమని పోలీసు వారి సూచనలుపాటించి మహాశివరాత్రి పండుగ జరుపుకోవాలని ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ అన్నారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కలిదిండి పంచాయతీ పరిధిలోని భోగేశ్వర లంకలో కొలువైయున్న శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాలు పుష్కరించుకొని ఆలయం వద్ద పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు విషయమై క్షేత్ర స్థాయి శుక్రవారం పరిశీలన చేశారు. తొలిత ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ కు కుంబాభిషేకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ ముఖ్యంగా దేవాలయం వద్ద ట్రాఫిక్ ఆంక్షలు, పార్కింగ్ ప్రదేశాలు, దేవాలయం వద్ద క్యూ లైన్లు , దేవాలయ ప్రధాన ద్వారం వద్ద క్యూ లైన్ బెరికేడింగ్ ఏర్పాట్లు, వివిధ టికెట్ లకు సంబంధించిన క్యూ లైన్ ఏర్పాట్లు, అంతరాలయంలో భక్తులు వచ్చు వెళ్లే మార్గాలు, శ్రీ స్వామి వారి యొక్క ఆలయ మార్గములు, క్షేత్రస్థాయిలో పరిశీలించమన్నారు. ఉచిత ప్రసాదం కౌంటర్ల వద్ద రద్దీ పై జాగ్రత్తలను గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన భక్తుల భద్రత కొరకు పోలీసు సేవల అందించిట కొరకు తగిన సూచనలు మరియు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవికుమార్, కైకలూరు రూరల్ వై వి ఎల్ నాయుడు, కలిదిండి ఎస్ఐ మణికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి తరానికి స్ఫూర్తిప్రదాత కీ.శే. చనమోలు వెంకట్రావు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : నాటి తరం పెద్దమనిషిగా, నేటి తరానికి స్ఫూర్తిప్రదాతగా కీ.శే. చనమోలు వెంకట్రావు ప్రసిద్ధికెక్కారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ సమీపంలోని ఫెర్రి రోడ్డులో దివంగత నేత చనమోలు వెంకట్రావు 91వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ దివంగత నేత చనమోలు వెంకట్రావు చేసిన సేవలను వివరించారు. మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి దివంగత నేత చనమోలు వెంకట్రావు పునాదులు వేశారన్నారు. మహనీయుల అడుగు జాడల్లో నడవాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బలియగూడలో ఆరోగ్య శిబిరం

అనంతగిరి పిబ్రవరి 10 మనం న్యూస్ : పాక్స్ కన్ ఆరోహన్ సంస్థ ప్రాథమిక వైద్య కేంద్రం అనంతగిరి పరస్పరసహకారంతో శుక్రవారం టోకూరు పంచాయితీ బలియగూడ, గ్రామలో వైద్యశిబిరం నిర్వహించి కొత్తవలస దొరగూడ బ్రిడ్జివలస గ్రామ గిరిజన గర్భిణీ లకు బాలింతలకు ముసలి చిన్నపిల్లలకు ఆరోహన్ పెసిలిటేషన్ ద్వారా డా,ఆనప్రతాప్ ఆరోగ్య సిబ్బందులతో చికిత్స అందించి మందులు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో ఆరోహన్ సంస్థ డైరెక్టర్ రాణిపాటల్ హెచ్ వి ధనలక్ష్మి ఎస్ హారిక సి హెచ్ ఓ అమ్మలు ఏ ఎన్ ఏం, వి రాము జి రాజ్ కుమార్ సునీత అసవర్కర్స్ పాల్గొన్నారు.

## వృద్ధ యాచకుడు దుర్మరణం

**గుర్తు తెలియని వాహనం ఢీకొని**



మైలవరం – ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధ యాచకుడు (60) దుర్మరణం చెందిన సంఘటన మైలవరం .ఎస్ ఐ. రాంబాబు తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో మైలవరం మార్కెట్ యార్డు ఎదురుగా. ఎస్.ఆర్ హోటల్ సమీపంలో సుమారు 60 ఏళ్ల వయస్సు ఉన్న వృద్ధుడిని (బిచ్చగాడు) గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా ఆ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. ఇతని వివరాలు తెలిసిన వారు తెలియజేసి మృతుడి గుర్తింపునకు పోలీసు శాఖ వారికి సహకరించగలరని ఎస్సై రాంబాబు అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలి

**- ఎన్నికల కోడ్ నిబందలను కచ్చితంగా పాటించాలి**
**- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

భీమవరం, ఫిబ్రవరి 10, మనం బ్యూరో: ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి . ప్రశాంతి ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి నుండి ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై వీసీ ద్వారా సబ్ కలెక్టర్ , ఆర్డీఓ, తహాశీల్దార్లతో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 16వ తేదీన గురువారం జారీ చేయడం జరుగుతుం దని, ఈ నెల 23వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, ఈనెల 24వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందని, నామినేషన్లు ఉపసంహరణకు చివరి తేదీ ఈ నెల 27 అని తెలిపారు. మార్చి 13వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓట్లు లెక్కింపు మార్చి 16వ తేదీన ఉంటుందని, ఎన్నికలు మార్చి 21 నాటికి పూర్తవుతాయని కలెక్టర్ వివరించారు. గతంలో జిల్లాలో జరిగిన ఎన్నికల విజయవంతానికి ఏ విధంగా కృషి చేశారో అదే స్ఫూర్తితో ప్రస్తుతం జరిగే ఎన్నికలను కూడా పకడ్బందీగా, నిష్పక్షపాతం గా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవం తంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. నిర్దేశించిన తేదీల్లో ఎన్నికల నిర్వహణపై పోలిం గ్ అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల విధులకు నియమిం చిన అధికారులందరూ తప్పకుండా శిక్షణకు హాజరుకావాలన్నారు. లేకపోతే చర్యలు తీసుకు ంటామన్నారు. పోలింగ్ స్టేషన్లలో అవసరమైన అన్ని వసతులతో పాటు.. భద్రతగా ఏర్పాట్లను కూడా సంసిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూము, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ తదితర ప్రాంతాలవద్ద నియమ నిబంధనల మేరకు బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళిని తూచా తప్పక అందరూ పాటించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ అమలు అధికారులుగా మున్సిపల్ కమిషనర్లను , ఎంపీడీవోలను నియమించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి వీడియోగ్రాఫర్, సూక్ష్మ పరిశీలకులను నియమించాలన్నారు. వీడియో గ్రాఫర్లను గుర్తించి వారి జాబితాను పంపించాలని వీడియో గ్రాఫర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు నోడల్ అధికారులందరికి కేటాయించిన విధులను తప్పక పాటించాలన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో పేర్లు, ఇంటి పేరు తప్పులు ఉంటే సరిచేయాలన్నారు . మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నేటి నుండి మార్చి 21 వరకూ అమలులో ఉంటుందని ప్రభుత్వ అధికారులందరూ ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్ పి యూ.రవిప్రకాష్ , జాయింట్ కలెక్టర్ జె వి మురళి , డి ఆర్ ఓ కె. కృష్ణవేణి , అదనపు ఎస్ పి రవికుమార్ , జిల్లా అధికారులు,డివిజన్ కేంద్రాల నుండి నర్సాపురం సబ్ కలెక్టర్, బీమవరం ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ లు, తహాశీల్దార్లు , ఎం పి డి ఓ లు తదితరులు హాజరయ్యారు.

## యూనియన్ బ్యాంకు ఎదుట సిపిఐ ధర్నా




కుక్కునురు, ఫిబ్రవరి10 ( మనం న్యూస్): సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా కుక్కునూరు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా వద్ద సిపిఐ కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఐ నాయకులు ధర్నా చేసి మోడీ డౌన్ డౌన్,అదాని ఆస్తులు జప్తు చేయాలని అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ ప్రపంచ కుబేరుల జాబితాలో 15 వ స్థానంలో ఉండి అతి తక్కువ కాలంలోనే రెండో స్థానానికి ఎగబాకిన గౌతమ్ అదాని ఆర్థిక మోసాలు వెనుక మోడీ హస్తం ఉందని అన్నారు. గతంలో మోడీ అమిత్ షా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అ. దాని అండగా నిలిచారని, దానికి ఇప్పుడు మోడీ రుణం తీర్చుకుంటున్నారని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ బ్యాంకులను మోసగించి దేశాన్ని ఆర్థిక సంక్షోభం లోకి నెట్టేసి ఆర్థిక కుంభకోణానికి పాల్పడిన అదానీ అంబానీ ఆస్తులు జప్తు చేయాలని కేంద్ర బడ్జెట్ సామాన్యులకు ఉపయోగం లేకుండా కార్పొరేట్ కంపెనీ లకు ఉపయోగపడే విధంగ బడ్జెట్ ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు. నరేంద్ర మోడీ అధికారం లోకి రాక ముందు ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకత హోదా యిస్తానని విభజన హామీలు నెరవేరుస్తామని , ప్రత్యేకత హోదా రావడం వలన నిరుద్యోగ సమస్యలు తగ్గుతాయని,అనేక రకాల రాయితీలు వస్తాయని, అనేక హామీలు గుప్పించి అధికారం లోకి వచ్చిన తరువాత కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ యిచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ప్రజా ధనాన్ని అదానికి దోచి పెట్టాయని విమర్శించారు. ఆదాని ఆర్థిక కుంభకోణాలపై దేశం మొత్తం గగ్గోలు పెడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం ఆలోచించకుండా సోలార్ ఎనర్జీ పేరుతో అనంతపురంలో 300 ఎకరాలను ఇచ్చేసిందని అన్నారు. కార్పొరేట్ చరిత్రలో ఆదాని అక్రమార్చన అతిపెద్ద కుంభకోణమని ఆయన అన్నారు , రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్ , వరసా పాపారావు వరసా నాగేశ్వరరావు, బాబురావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీల నూతన రాజకీయ పార్టీ



గాంధీనగర్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ బిసి, ఎస్సీ, ఎస్టి మైనారిటీ నాయకుల సమావేశము ప్రముఖ బి.సి నాయకులు అన్నారామచంద్రయాదవ్ అధ్యక్షతన నగరంలోని మురళి ఫార్చ్యూన్ హోటల్ శుక్రవారం జరిగినది. ఈ సమావేశములో ప్రముఖ బి.సి నాయకులు అన్నా రామచంద్రయాదవ్, వి.జి.ఆర్ నారగోని మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు సంబంధించి 139 కులాలు ఉంటే వారిలో కేవలం 10 నుండి 15 కులాలకు సంబంధించిన వారు మాత్రమే రాజకీయాల్లో నాయకులుగా ఉన్నారని తెలిపారు. మిగిలిన కులాలకు కనీసం ఇప్పటివరకు అవకాశం రాలేదని నిరాశ వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్లో టి.డి.పి, వై.యస్.ఆర్.సిపి లాంటి పార్టీలు బి.సిల బడుగు బలహీన వర్గాల ఆశయాలను, ఆకాంక్షలను నేరవేర్చడంలో రాజ్యాధికారములో భాగస్వామ్యం కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని అభిప్రాయ పడ్డారు. కేవలం రెండు అగ్రకులాల, రెండు వర్గాల పరిపాలనగా మార్చివేసి ప్రజాస్వామ్యాన్ని కాలరాయటమేనని పేర్కొన్నారు. బి.సిలకు కేవలం బర్రె, గొర్రె, ఇళ్ళ స్థలాలు, సంక్షేమ కార్యక్రమాలకే పరిమితం కాబడ్డాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.రాజకీయ అధికారం కేవలం రెండు పార్టీల మధ్య, రెండు వర్గాల మధ్య జరిగే తంతుగా మారిందని, రాజ్యాధికారాన్ని బి.సి లకు, బడుగు బలహీనవర్గాలకు మార్పిడి దిశగా రాజకీయ మార్పు జరగాల్సిన సమయం అసన్నమైందని తెలియజేశారు. బి.సిల నాయకత్వంలో ఎస్.సి, ఎస్.టి, ముస్లిం, క్రిస్టియన్ల కలియికతో క్రొత్త రాజకీయ పార్టీ స్థాపించాలని సమావేశము ఏకగ్రీవంగా నిర్ణయించినది. ఒకే జెండా, ఒకే పార్టీగా ఒకే నాయకత్వంగా రూపొందించడం జరిగితే బాగుంటుందని మేజార్టీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్లో సమన్యాయం అనే నినాదంతో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అన్ని అసెంబ్లీ, పార్లమెంటరీ స్థానాల బరీలోకి దిగాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. పార్టీ జెండా, పేరు, విధివిధానాలను రూపొందించడానికి సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పచెప్పడం జరిగినదని,

త్వరలో పార్టీ కేంద్రకార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సుమారు 150 మంది నాయకులు పాల్గొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే రాజకీయ పార్టీపై సుదీర్ఘంగా చర్చించినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నా రామచంద్రయ్య, విజి.వి.ఆర్. నారగోని, పాలూరి రామకృష్ణయ్య, ఆకురాతి మురళీకృష్ణ, ఆలా వీరు, పి.వి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న సీఎం జగన్

- **ఇళ్ళు కాదు ఊళ్ళులా మౌళిక వసతులు కల్పనతో జగనన్న కాలనీల అభివృద్ధి...**
- **గుణ్ణికుంట్ల గ్రామం జాందీగారిపల్లె, చౌటపల్లె ల జగనన్న కాలనీని సందర్శించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి**

సంబేపల్లి, ఫిబ్రవరి 10, మనం న్యూస్: పేదల సొంతింటి కలను సీఎం జగన్ నిజం చేస్తున్నారని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గుణ్ణికుంట్ల గ్రామంలోని జాందీగారిపల్లె, చౌటపల్లె లకు సంబంధించి జగనన్న కాలనీలో నిర్మాణాలలో ఉన్నగృహాలను శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు.ఈ సంధర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో పూరిగుడిసె లేకుండా చేయడం జరిగిందన్నారు. తండ్రి స్ఫూర్తితో సీఎం జగన్ పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. దేశచరిత్రలో ఎవ్వరూ చేయనివిధంగా పేదలందరికీ ఇళ్ల స్థలాలను సేకరించి,ఆ ఇళ్ల పట్టాలను అత్యంత పారదర్శకంగా పంచి, వేగంగా ఇళ్ల నిర్మాణాలును జగనన్న ప్రభుత్వం జరిపిస్తోంద న్నారు.ఇళ్లు కాదు అవి ఊళ్ళు అనిపించేలా కాలనీలును ఆదర్శవంతంగా నిర్మించడంతో పాటు త్రాగునీరు, సిమెంట్ రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం తదితర మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు.గుణ్ణికుంట్ల గ్రామంలోనే 95 గృహాలు మంజూరు అయ్యాయని, గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉండడం హర్షదాయకమన్నారు. సంబేపల్లె మండలంలో 17 జగనన్న కాలనీలలో పక్కా



గృహాల నిర్మాణాలు చురుగ్గా సాగుచున్నాయన్నారు.

## శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



రాయచోటి, ఫిబ్రవరి 10, మనం న్యూస్: శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానము రాయచోటి టౌన్ అన్నమయ్య జిల్లా నందు శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 15 వ తేది నుండి 25 వ తేది వరకు అంగరవైభవంగా నిర్వహించబడును. ఈ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను స్థానిక యం.ఎల్.ఎ శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి గారి కార్యాలయం నందు, జిల్లా కలెక్టర్ శ్రీ గిరీషా పి.యస్. గారి కార్యాలయం నందు, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి తమీం అన్సారియా గారి కార్యాలయం నందు, మరియు జిల్లా రెవెన్యూ ఆధికారి సత్యనారాయణ గారి డబ్బుకార్యాలయం పాల్గొనారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంగటనలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మెన్, శ్రీమతి పోలంరెడ్డి విజయ గారిని, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ డి.వి.రమణారెడ్డి గారు మరియు పాలకమండలి సభ్యులకు అధికారులు తెలియజేసినారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని బలపరచండి

- **మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి**



ముద్దనూరు, ఫిబ్రవరి 10, మనం న్యూస్: రాయలసీమ ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డికి తమ తొలి ప్రాధాన్యత ఓటును వేసి బలపరచాలని వైసీపీ మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ముద్దనూరు పట్టణంలో శుక్రవారం నాడు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పలువురు ఈ పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని పట్టభద్రులను స్వయంగా కలిసి రవీం ద్రారెడ్డిని బలపరచాలని అభ్యర్థించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీటీసీ వరదారెడ్డి, వైసీపీ యువజన కార్యదర్శి ఆకుల రవి, పవన్కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు జగనన్నతోనే సాధ్యం





రాయచోటి, ఫిబ్రవరి 10, మనం న్యూస్: వైసిపి అధినేత,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బలపరిచిన, రాజంపేట పార్లమెంట్ ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సిపి అధ్యక్షుల,స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ల ఆస్సీసులతో పశ్చిమ రాయలసీమ పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రా రెడ్డి నీ మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించండి....వైసిపి మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్.... కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా వెన్నపూస రవీంద్రా రెడ్డి కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఫాయాజుర్ రహమాన్, మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్.... పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ అన్నా సలీం, వైకాపా నాయకులు సుగవాసి శ్యాం,అన్నమయ్య జిల్లా కార్యదర్శి గూటం రాము,కొత్తపల్లి ఇంతియాజ్, అజంతుల్లా,దివాకర్ రెడ్డి,చంద్రశేఖర్ నాయుడు (చిన్న), బేపారి జబివుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## కేసీపీ సిమెంట్స్ అధినేత లక్ష్మణదత్ విగ్రహావిష్కరణ



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 10, మనం న్యూస్: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం లోని కెసిపి సిమెంట్స్ యూనిట్ 2 ఆవరణలో కెసిపి సిమెంట్స్ అధినేత స్వర్గీయ వెలగపూడి లక్ష్మణ దత్ విగ్రహ ఆవిష్కరణ అట్టహాసంగా నిర్వహించారు. లక్ష్మణదత్ విగ్రహాన్ని వారి సతీమణి కెసిపి అధినేత వెలగపూడి ఇందిరా దత్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసన సభ్యులు సామినేని ఉదయభాను విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీమంత్రి నెట్టెం రఘురాం తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ యువ నేత శ్రీరామ్ సాయిప్రసాద్ నెట్టెం శివరాం తదితర నేతలు ప్రముఖులు ఉద్యోగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం

- **సీపీఐ నిరసన**



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 10, మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందంటూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని పోస్టల్ కార్యాలయం ముందు సిపిఐ జగ్గయ్య పేట నియోజకవర్గ సహాయ కార్యదర్శి అంబోజి శివాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమాల్లో అంబోజి శివాజీ నేతలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు అన్యాయం చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందని పునః పరిశీలించి మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అనుకూల బడ్జెట్ గా ఉందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే రైతులకు రైతు కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే సౌకర్యాలలోనూ కోత విధించడం అన్యాయం అన్నారు. రాష్ట్ర విభజన హామీల ప్రస్తావనే లేదని పోలవరం ప్రాజెక్టు సరైన నిధులు కేటాయించలేదని అన్నారు. లక్షలాది కోట్ల రూపాయల అవినీతిపై పార్లమెంట్లో ప్రతిపక్షాలు ప్రశ్నిస్తుంటే మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలు నోరెత్తకుండా యూపీఏ హయాంలో జరిగిన అవినీతిని గుర్తు చేస్తున్నారని దుయ్య బట్టారు. మూడేళ్ల కాలంలో పది లక్షల కోట్ల సంపద ఆదానీ దగ్గరకు ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలన కూడా అస్తవ్యస్తంగా ఉందని ఇప్పటికైనా రాష్ట్రంలో అన్ని పార్టీలు ఏకమై మన రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు మా శెట్టి రమేష్ బాబు మహమ్మద్ అసదుల్లా భోగ్యం నాగులు మెటికల శ్రీనివాసరావు ముజీబ్ ఈ మని సత్యనారాయణ జాను వజ్రాల యుగంధర్ భాను తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- **డాక్టర్ వినయ్ బాబు**



వీరబల్లి, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్యాధికారులు వినయ్ బాబు, పవన్ కుమార్, బిందు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో బాగంగా విచ్చేసిన గర్భవతులుకు పౌష్టిక విలువలు గల గ్లూకోజ్, డ్రై ఫ్రూట్స్, జ్యూస్ పాకెట్స్, బిస్కెట్లు, శశి ఫౌండేషన్ ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శశి ఫౌండేషన్ అధ్యక్షురాలు శశికళ ఉద్యోగ రీత్యా విదేశాలలో ఉంటూ సొంత మండలంలోని గర్భవతుల ఆరోగ్యంగా ఉండాలని సుమారు 40 మంది గర్భవతులకు విలువలతో కూడిన పౌష్టికాహారం అందచేయడం అభినందదగ్గ విషియం అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ బాబు మాట్లాడుతూ గర్భిణి మహిళలు తమ ఆరోగ్య రక్షణ కోసం పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. గైనకలజిస్ట్ బిందు మాట్లాడుతూ గర్భస్త సమయంలో ఆహారం పట్ల, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేసారు. వీఆర్డీఎస్ చైర్మన్ సురేంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల 9,10 వ తేదీలలో గర్బవతులకు దాతల సహాయంతో పౌష్టికాహారం పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, సిహెచ్ఓ సుధాకర్, లాబ్ టెక్నిషియన్ కల్పన,వైద్య సిబ్బంది గంగులమ్మ, సుబ్బయ్య, ఆశాలు, ఎన్ఎంలు పాల్గొన్నారు.

## అరకు సంతబయలు మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 10, మనం న్యూస్: మండలంలోని అరకు సంతబయలు వారపు సంతలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జంపరంగి అశ్వద్ధామ అధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులతో హాజ రైన ప్రజలకు మిమ్స్ వైద్య నిపుణుల ద్వారా పరీక్ష చేసి బీపీ, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలు, రక్తహీనత, గొంతు, ముక్కు, చెవులు, చర్మ వ్యాధి పరీక్షలు, జనరల్ మెడిసిన్ పరీక్షలు, ఆర్థోపెటిక్, చిన్నపిల్లల నిపుణులు, గైనిక్, చర్మవ్యాధులు మిమ్స్ వైద్య నిపుణుల ద్వారా వైద్యం అందించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 2,100 మంది చికిత్స చేయించుకున్నారు. అలాగే వారికి ఉచితంగా మందులు కూడా ఇవ్వడంతో పాటు ఆరోగ్య పట్ల జాగ్రత్తలు చెప్పారు. అవసరమైన రోగ బాధితులను గుర్తించి వారి జాబితాలను రూపొందించి వారిని ఈ శిబిరంలో కంటి పరీక్షలు 246 గాను,16 మందికి, పీడియాట్రిక్స్ 15 మంది గాను నలుగురు, ఇ ఎన్ టి ఇద్దరు ను, సర్జరీ ముగ్గురు,జనరల్ మెడిసిన్ ముగ్గురును, అత్యవసర చికిత్సల కోసం వచ్చే శుక్ర వారం మిమ్స్ హాస్పటల్లో వైద్య నిపుణుల ద్వారా వైద్యం చేయడం జరుగుతుందని వారిని మిమ్స్ హాస్పటల్ విజయనగరానికి పంపించి ఉచిత ఖర్చు ఉచిత మందులతో పాటు ఉచిత భోజన సౌకర్యంతో పాటు అన్ని సదుపాయాలు కల్పించి వారిని తిరిగి ఇంటికి పంపించే విధంగా నిర్వాహకులు సత్వర చర్యలు తీసుకుంటున్నరని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు హెచ్చి అప్పలరాజు, పి చిన్నారావు, విజయ్, పరుశురాం, రామునాయుడు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి విలువలు మార్కెట్ రేటు కన్నా మూడు రెట్లు పెంచి ఇవ్వాలి


- **గ్రామసభలో నిర్వాసితుల డిమాండ్**



కుక్కునూరు, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్లన సర్వం కోల్పోతున్న తమకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములకు ఇచ్చిన పరిహారం మాదిరి గానే ఇంటి విలువలు ప్రస్తుతం ఉన్న మార్కెట్ రేటుకన్నా మూడురెట్లు పెంచి ఇవ్వాలని బోనగిరి నిర్వాసితులు గ్రామసభ అధికారులను డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టుమొదటి విడతముంపులోని 41.15 కంటూర్లోని ఎనిమిది గ్రామాలలో ఈ నెల 9నుండి16వరకు మండలంలోని బోనగిరి, రామచంద్రాపురం, గంపెనపల్లి, గొమ్ముగూడెం గ్రామాలలో ఇంటివిలువల పై గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నాడు బోనగిరి, రామచంద్రాపురం లలో ఇంటి విలువలకు సంబంధించిన సమస్యలు పరిష్కా రానికి ఏలూరు ఎస్‌డీసీ కార్యాలయ అధికారులు గ్రామసభలు నిర్వహించి నిర్వాసితుల నుండి ఆధార్, రేషన్, 2015,16,17, సంవత్సరాల ఇంటిపన్ను రసీదులు, బ్యాంక్ ఖాతా పుస్తకాలను పరిశీలి స్తున్నారు. బోనగిరి గ్రామసభలో నిర్వాసితుడు సున్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాజెక్టు వలన సర్వస్వం కోల్పోతున్న తమ ఇళ్లకు, స్థలాలకు, చెట్లకు విలువలు ఎంత కట్టారో సమాచారం తెలియచేయకుండా గ్రామసభలు ఏంటని ఆధికాలను ప్రశ్నించారు. మార్కెట్ రేటుకన్నా మూడు రెట్లు పెంచి ఇంటి విలువలు ఇవ్వాలని, వ్యక్తిగత వివరాలు ఇవ్వాలని నిలదీశారు. దీంతో అధికారులు మళ్లీ జరిగే గ్రామసభలో పూర్తి వివరాలు తెలియచేస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని గ్రామ సభ అధికారులకు నిర్వాసితులు అందించారు.

## వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ.. వారి సమస్యలు వింటూ..

- **పాడేరు జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో తొలిరోజు..!**



డుం బ్రిగుడ (పాడేరు), ఫిబ్రవరి 10, మనం న్యూస్: ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర తన సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులోని జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి శుక్రవారం గిరిజనులకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. తొలిరోజు అధిక సంఖ్యలో పాడేరు, అరకు నియోజకవర్గాల నుంచి ప్రజలు క్యాంప్ కార్యాలయానికి వచ్చి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని సుభద్ర ఆప్యాయంగా పలకరిస్తూ... సావధానంగా వారు చెప్పేవి వింటూ... సమస్యల ప్రస్తావించిన వారితో మాట్లాడుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. జిల్లా పరిషత్ నుంచి అందాల్సిన సహకారాన్ని అందించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని, ప్రతి శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## 18 వేలు ఆర్థిక సాయం అందజేత



కాట్రేనికోన, ఫిబ్రవరి 10, మనం న్యూస్: అంబాజీపేట (మాచవరం) గ్రామానికి చెందిన ఈతకోట సాత్విన్ 6'సం' బాబు పుట్టకతోనే రెండు కాళ్ళు పని చేయవు ఆపరేషన్ చేస్తే నడుస్తాడు అన్నారు రాజమండ్రి యూనివర్స్ హాస్పిటల్ లో ఈ నెల 11న ఆపరేషన్ చేయాలి అన్నారు మూడు లక్షలు వరకూ అవుతుంది అన్నారు నిరుపేద కుటుంబం వారి దగ్గర అంతా స్తోమతలేదు ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ ద్వారా 18 వేల రూపాయలు ఆ కుటుంబానికి శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగబత్తుల జాను, బూసి రాంబాబు, ముడిదుడ్డి రాము, వరప్రసాద్, మాధవ్, ప్రసాద్, రాజేష్, శశి, హరి, అంబాజీపేట మార్కెట్ వైస్ చైర్మన్ నాగరాజు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.

## సాయిబాబాకు విశేష పూజలు

- **భక్తులకు అన్నదానం**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 10, (మనం న్యూస్): కొండపల్లి కిల్లా రోడ్డు సెంటర్ లోని సాయిబాబా మందిరంలో భక్త సమాజం శుక్రవారం ఘనంగా భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకు విశేష పూజలు, విశేషార్చనలు, హారతులు ఇచ్చారు. అనంతరం 530 మంది పేదలు, భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సాయిబాబా భక్తులు కుమారి, భవాని, యశ్వంత్, సుహాసిని, జయ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే పొన్నాడ



కాట్రేనికోన, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌తో పాటు నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే పొన్నాడ వివరించారు. సీఎం ను కలిసిన వారి లో మాజీ జెడ్పీ చైర్మన్ దున్నా జనార్ధన రావు, వై ఎస్ ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు పెన్మెత్స చిట్టి రాజు, కాట్రెనికొన మండల వైసీపీ కన్వీనర్ నల్లా నసింహమూర్తి, పెయ్యల చిట్టి బాబు, ఢిల్లీ నారాయణ, నగర పంచాయతీ ఛైర్మెన్ కమిడి ప్రవీణ్ కుమార్, తదితరులున్నారు.

## గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమలు



కాట్రేనికొన, ఫిబ్రవరి 10, మనం న్యూస్: శాసన మండలి ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయ్యాడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని కాట్రేనికొన ఎంపిడిఓ కె కామేశ్వర రావు తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సచివాలయ సిబ్బందితొ సమావేశం ఏర్పాటు చేశారు ఈ ఈ సందర్భంగా సిబ్బంది ఉద్దేశించి ఎంపీడీవో కామేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాల్లో రాజకీయ నాయకులు విగ్రహాలకు కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా ముసుగులు వేయాలన్నారు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు కానీ, ఎలాంటి ప్రారంభోత్సవాలు కానీ నిర్వహించరాదన్నారు పార్టీ పరంగా జరిగే కార్యక్రమాలకు సచివాలయం సిబ్బంది గాని, వాలంటీర్లు గాని పాల్గొన రాదని ఆయన హెచ్చించారు ఈ సమావేశంలో మండల పరిషత్ కార్యాలయ ఏఓ శ్రీనివాస్ రావు, జెఈ పకిర్, వివిధ గ్రామాల సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విధులకు ఆటంకంపై కేసు నమోదు

కాట్రేనికోన, ఫిబ్రవరి 10, మనం న్యూస్: కాట్రేనికోన మండలం, చెయ్యేరు సెంటర్ నందు పోలీస్ లను దుర్భాషలాడి, విధులకు ఆటకం కలిగించిన వ్యక్తి అరెస్ట్, 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు. వివరాల్లోకి వెళితే, చేయ్యేరు సెంటర్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా అతివేగంగా ప్రయాణిస్తున్న వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని ఆపి, రికార్డ్ అడిగిన పోలీసులపై దుర్భషలాడి, విధులకు ఆటంకం కలిగించిన జల్లిగుంట గ్రామానికి చెందిన యాళ్ళ అనిల్ కుమార్ కానిస్టేబుల్ సుధాకర్ పిర్యాదు పై అనిల్ కుమార్ పై కాట్రేనికోన ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి, ముమ్మిడివరం కోర్టు ముందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ గారు 14 రోజులు రిమాండ్ విధించ్చినట్లు తెలిపారు

## ఇంచార్జి ఏసీగా మాచిరాజు లక్ష్మి నారాయణ



మామిడికుదురు, ఫిబ్రవరి 10, మనం న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం అప్పనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో శుక్ర వారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వహణ అధికారి ఎం కె టి నాగ వర ప్రసాద్ నెల రోజులు సెలవు పెట్టి ఉన్నందున ఇన్చార్జిగా మురమళ్ళ శ్రీ వీరేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి కార్యనిర్వహణ అధికారిగా విధులు నిర్వర్తిం చుచున్న మాచిరాజు లక్ష్మీనారాయణ చార్జ్ తీసుకొని విధులు నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

# పచ్చని పంటపై పగ

## టీడీపీకి చెందిన రైతుది వేరుశనగ

తొట్టంబేడు, ఫిబ్రవరి 10, మనం న్యూస్: మండలంలోని చిట్టత్తూరు మురలోరెడ్డి అనే కార్యకర్త భూమిపై అధికార పార్టీకి చెందిన ఓ నాయకుని కన్ను పడింది.ఏలాగైనా ఆ భూమిని సొంతం చేసుకోవాలని కుట్ర పన్నాడు.రెవెన్యూ అధికారుల అండతో రికార్డుల్లో నుంచి ఆ భూమి వివరాలు తొలగింపు. విషయం తెలుసుకుని ఉన్నత న్యాయస్థానంకి వెళ్లిన రైతు, యమ్ ఆర్ఓకి నోటీసులు ఇచ్చిన హైకోర్టు వెంటనే 4 ఎకరాల రైతు పేరిట ఆన్లైన్ నమోదు,పంట పెట్టుబడుల కింద ఇచ్చిన రుణం పేరుతో వేదింపులు.ఎంత ఇచ్చినా ఇంకా ఇవ్వాలంటూ ఒత్తిళ్లు. అయినా పగ తీరిని ఆ వైసీపీ నాయకుడు చేతి కొచ్చిన వేరుశనగ పంటను రాత్రికి రాత్రే రొటావేటరుతో దుక్కిదున్ని ధ్వంసం చేశాడు. సంఘటనపై టీడీపీ నాయకులు భగ్గుమంటున్నారు. తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు గ్రామానికి చెందిన మురళీకృష్ణారెడ్డికి పంచాయతీ పరిధిలోని తెల్లరాళ్లమిట్ట వద్ద పెద్దల నుంచి సంక్రమించిన దరఖాస్తు భూమి ఉంది.టీడీపీకి చెందిన ఆయన ఆదర్శ రైతుగా ఎంపికై అవార్డును కూడా తీసుకున్నారు.సారవంతమైన ఈ భూమిలో ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇదే గ్రామంలోని అధికార వైసీపీకి చెందిన గెడ్డం.ఆనంద రెడ్డికి ఈ భూమిపై కన్నేశ్నాడు.ఏలాగైనా ఆ భూమిని



సొంతం చేసుకోవడానికి కుట్రలు చేశాడు.పంట పెట్టుబడులకు గాను రైతు మురళీకృష్ణారెడ్డికి కొంత మొత్తం ఇచ్చిన ఖాళీ బాండ్లు,బ్యాంకు చెక్కులపై సంతకాలు చేసుకున్నారు. అధిక వడ్డీల పేరుతో ఎంత ఇచ్చినా ఇంకా బకాయి ఉందంటూ వేదించసాగాడు.ఇది తెలుసుకుని పలుమార్లు రెవెన్యూ అధికారుల చుట్టు తిరిగినా ఫలితం లేకపోవడంతో రైతు మురళీకృష్ణారెడ్డి హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో కోర్టు ఆదేశాలతో భూముల వివరాలను ఆన్‌లైన్‌లో రెవెన్యూ అధికారులు నయోదు చేశారు. కానీ ఆ అధికార పార్టీ నాయకుడు అప్పటి నుంచి మురళీకృష్ణారెడ్డిపై పగ పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో తన పదెకరాల భూమిలో వేసిన వేరుశనగ పంటను గురువారం రాత్రి రొటావేటర్‌తో ఆరెకరాల పంటను దుక్కిదున్ని ధ్వంసం చేశాడు. ఉదయం పక్కపొలం రైతు పంట ధ్వంసం అయిన విషయాన్ని మురళీకృష్ణారెడ్డికి చెప్పడంతో ఇంటి నుంచి పరుగున వచ్చి నేలమట్టమైన పంటను చూసి బోరున విలపించాడు.ఈ విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి.చలపతి నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ నాయకుల బృందం సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించింది. విచారించగా చిట్టత్తూరు గ్రామానికి చెందిన వైసీపీ నేత ఒకరు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. ఈ విషయమై టీడీపీ నాయకులు పోలీసులకు సమాచారమందించారు.

సంఘటనా స్థలానికి చేరుకున్న తొట్టంబేడు ఎస్.ఐ రాఘవేంద్ర నేలమట్టమైన పంటను పరిశీలించి రైతు మురళీకృష్ణా రెడ్డిని విచారించారు. రాత పూర్వకంగా పోలీసులకు మురళీకృష్ణారెడ్డి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదును అందించారు. న్యాయం చేయాలని కోరారు. లేకుంటే తనకు ఆత్మహత్య తప్పదని స్పష్టం చేశారు.రైతు మురళీకృష్ణారెడ్డి పంటను నేటమట్టం చేసిన అధికార వైసీపీకి చెందిన నాయకునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ విషయమై తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.ధ్వంసమైన పంట ను పరిశీలించిన టీడీపీ బృందంలో తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండలాధ్యక్షుడు గాలి.మురళీనాయుడు, వేణురెడ్డి, ప్రతాప్, బాలాజీ, మణి, బాబు, సురేష్, జనార్ధన్, మునిచంద్ర, దనంజయులు, బత్తయ్య, వెంకటయ్య, కల్పన, శ్రీకాళహస్తి పట్టణాధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, పార్లమెంటు మహిళా అధ్యక్షు రాలు చక్రాల ఉష, బాల సుబ్రమణ్యం, భాస్కర్, పాలసొసైటీ మాజీ చైర్మన్ రావిళ్ళ ముని రాజా నాయుడు,ప్రతాప్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెంచయ్య నాయుడు,టీడీపీ సీనియర్ నాయకులు సత్రవాడ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## డూప్లికేట్ ఓటర్ల గుర్తింపు పూర్తిచేయాలి

తిరుపతిటౌన్, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : గ్రాడ్యుయేట్, టీచర్స్ ఓటర్లలో ఎ ఒక్క డూప్లికేట్ ఓటరు ఉండరాదని ప్రత్యేకంగా పరిశీలించి వారి తొలగింపు వివరాలు, పేర్లు మరోచోట ఓటు వున్న వివరాలు పూర్తిస్థాయిలో నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ , డి ఆర్ ఓ శ్రీనిస రావు, అడిషనల్ ఎస్ పి వెంకటరావు , ఇఆర్ఓ , ఎ ఇ ఆర్ ఓ ల, ఎస్‌హెచ్ఓతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలుసూచనలు చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ టీమ్ మండల పరిధిలో, మునిసిపల్ పరిధిలో ప్రస్తుత్తం వున్న ప్లేక్సీల తొలగింపు, తొలగించిన వివరాలు ప్రోఫార్మలో నింపాలని అన్నారు. ప్రతి మండల స్థాయిలో తహసిల్దార్లు రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశమై, పోలింగ్ కేంద్రాల వివరాలు, అనుసరించాల్సిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి తెలియజేసి రిపోర్ట్ పంపాలని అన్నారు. డూప్లికేట్ ఓటర్లు తొలగింపు , ఈ నెల 10వరకు అందే క్లైములు పరిశీలన చేయాలని అన్నారు. ఈ ఆర్ ఓ లు అనుసంధాన (క్సిలరి) పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చూడాలని అన్నారు. మండల స్థాయిలో , నియోజక వర్గ స్థాయిలో రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి వివరించాలి అన్నారు. తప్పని సరి పోలింగ్ కేంద్రాలు మరోసారి పరిశీలించాలని, మార్పు లు వుంటే ఎన్నికల కమిషన్ కు పంపాల్సి ఉంటుందని సూచించారు. అడిషనల్ ఎస్ పి వెంకటరావు మాట్లాడుతూ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు మాడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఎం.సి.సి. టీమ్ లను అనుసరించాలని, ర్యాలీలు నిర్వహిస్తే ప్రచార పర్మిషన్ ఉండేలా చూడాలని, ప్రతిరోజూ ఉల్లంఘన వివరాలు ప్రోఫార్మా లో నింపి పంపాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ ఉండేలా చూడాలని సూచించారు.

## ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు...!

చంద్రగిరి ,ఫిబ్రవరి 10, మనం న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో వుందని, దాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని తాశీల్దార్ శిరీష అన్నారు.శుక్రవారం మండల కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులుతో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అనుసరించి, వివిధ రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని,గ్రామ సచివాలయాల దగ్గర ఉన్న పాలకుల ఫోటోలను ఎన్నికల కోడ్ పూర్తి అయ్యే వరకు కనిపించకుండా చూడాలన్నారు. అధికారులు,పోలీసులు ఎన్నికలలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని,లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సింది వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున సభలు సమావేశాలకు అధికారుల నుంచి తప్పక అనుమతులు పొందాలన్నారు. నూతన ప్రారంభోత్సవాలు కార్యక్రమాలు చేపట్టడం కానీ చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల బూత్ స్థాయి అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్వాక్రా రికవరీ డబ్బులు ఒక లక్ష రూపాయలు కట్టాలని అడిగినందుకు వెలుగు సిసిపై ఫిర్యాదు

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 10, మనం న్యూస్: మండల పరిధిలోని గుండ్ల కట్టమంచి పంచాయతీ నందు డ్వాక్రా గ్రూపులకు లోన్లు తీసి ఇవ్వలేదని డ్వాక్రా సిసి పై 32 సంఘాలు ఐదు రోజుల క్రితం మండల తహాసిల్దార్ కార్యాలయంలో, ఎమ్మార్వో బెన్ రాజ్ దగ్గర వినతి పత్రం సమర్పించారు. పత్రికా ముఖంగా కూడా మీడియా ముందు పై విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. గుండ్ల కట్ట మంచి పంచాయతీ నల్ల సిద్దనపల్లి గ్రామానికి చెందిన, మీనాక్షి గ్రూపు నందు నాగలలిత ఎస్. హెచ్. జి. గ్రూప్ నందు ఒక సంవత్సరం క్రితము ఒక లక్ష రూపాయలు తీసుకోవడం జరిగింది. అప్పటినుంచి ఇంతవరకు నెలవారి రెండవ తేదీ కట్టవలసిన డబ్బులు ఇప్పటి వరకు కట్టలేదు .ఈ డబ్బులను నాగలలిత ద్వారా కట్టించాలనిపై అధికారులు వెలుగు సిసి హైమావతి పై ఒత్తిడి తీసుకొచ్చారు. హైమావతి గుండ్లకట్ట మంచి సంఘమిత్ర అయిన సుగుణకు తెలియపరచినది. సుగుణ మీనాక్షి గ్రూపు నందు గల నాగ లలితను ఈ డబ్బులు కట్టమన్నందుకు, వారి భర్త వెంకటేష్ సీసీ పై డ్వాక్రా గ్రూపుల ద్వారా వెలుగు సీసీ పై ఫిర్యాదు చేయడం జరిగింది . బంగారు పాలెం లో గల వెలుగు ఆఫీస్ కి వచ్చి ఏపిఎం మీరాబాయిపై నానా బూతులతో దుర్భాషలాడాడు . వెంకటేష్ కు సంబంధం లేకపోయినా నా భార్య నాగ లలిత ఈ డబ్బులు కట్టదు మీరు ఏమి చేస్తారో చేసుకోండి అని ఏపీఎం మీరాబాయి తో చెప్పి పై అధికారులు కట్టమంటే కట్టమంటే ఈ డబ్బులు కడతామని, లేకుంటే అంతవరకు కట్టమని ఏపీ ఎంతో చెప్పి తిరిగి వెళ్ళిపోయాడు.ఈ విషయాన్ని ఎంక్వైరీ వేయుట కొరకు మార్చి రెండవ తేదీకి మండల అధికారులు వెళ్ళనున్నారు. ఆరోజుకి పరిష్కారం అయ్యే విధంగా తెలిసింది ఈ విషయంపై డోకారా ఏపీఎం మీరాబాయి. ఇన్చార్జి ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి. తాసిల్దారు వెలుగు సీసీని విచారించగా తప్పుడు ప్రచారం అని చేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు

## శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో వేడుకగా స్పోర్ట్స్ డే

వి.కోట, ఫిబ్రవరి 10, మనం న్యూస్: స్థానిక చౌడేపల్లె రోడ్డులో గల విజయవాడ వారి శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం జరిగిన ప్రీ–ప్రైమరీ స్పోరట్స్ డే సంబరాలు అంబరాన్నంటాయి. అన్ని ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకు ప్రిన్సిపల్ చేతులమీదుగా మెడల్స్, సర్టిఫికేట్లను అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పిల్లలకు జరిగిన పరిగు పందేల పోటీలు, మ సాంస్కృతిక కార్యక్రమాలు, రంగురంగుల బెలూన్లు విశేషంగా అలరించాయి. అందమైన రంగవల్లికలతో ప్రాంగణమంతా శోభాయమానంగా తీర్చిదిద్దారు. చిట్టి పొట్టి పిల్లలు మార్చ్ ఫాస్ట్ అద్భుతంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎమ్ సురేష్ ,ప్రిన్సిపల్ అరుణా రెడ్డి, డీన్ లక్ష్మి నారాయణ, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు సహకారం అందించండి.!

చంద్రగిరి, ఫిబ్రవరి 10, మనం న్యూస్: రోడ్డు విస్తరణకు సహకారం అందించండిని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ రైతులతో అన్నారు .తిరుపతి మదనపల్లి జాతీయ రహదారి విస్తరణ పనులకు భూ సేకరణ కోసం రైతులతో శుక్రవారం చంద్రగిరి తహాశీల్దార్ కార్యాల యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి కోసం మిట్టపాలెం నాగపట్ల గ్రామాలకు సంబంధించిన రైతుల భూముల సమీకరణకు ఇప్పటికే రెండుసార్లు నోటిఫికేషన్ ఇవ్వడమైందని తెలిపారు.సదరు నోటిఫికేషన్లు కూడా రద్దయినట్లు తెలిపారు. తిరిగి మూడవసారి 2022వ సంవత్సరంకు సంబంధించిన ధరలతో నోటిఫికేషన్ ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. రైతులు జాతీయ రహదారికి అవసరమగు భూములను ఇచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రోడ్లు బాగా అభివృద్ధి చెందితే ఇక్కడ ఉన్న భూములకు మరింత అధిక రేట్లు పలికే అవకాశం ఉందని గుర్తు చేశారు. రైతులు పెద్ద మనసుతో ఆలోచించి భూములు ఇస్తే నిలిచిపోయిన జాతీయ రహదారి పనులను పూర్తి చేయగలమని తెలిపారు. రైతులు తమ అభిప్రాయాలను రాత మూలకంగా తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాశీల్దారు శిరీష , రైతులు ,జాతీయ రహదారి అధికారులు ,రెవెన్యూ అధికారులు ,ఇంజనీర్లు పాల్గొన్నారు.

## చెంబకురు దర్గాలో రెండు రోజులు ఉరుసు

రామసముద్రం, ఫిబ్రవరి 10, మనం న్యూస్: రామసముద్రం మండలం చెంబకురు మూడు రోడ్ల కూడలిలో వెలసిన హజ్రత్ సుల్తాన్ చమన్ దార్ అలీషా హుస్సేని ఖాదరి సర్వరి దర్గా లో శనివారం గంధం మరియు ఆదివారం ఉరుసు జరుగనున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉరుసులో కర్ణాటక కు చెందిన ప్రముఖ ఖవ్వాలి గాయకుడు అంజద్ చిష్తి,ముంబాయి కి చెందిన మొయిన్ నాజ్ ఆధ్వర్యంలో ఖవ్వాలి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## నేడు వాహనాల బహిరంగ వేలంపాట

రామసముద్రం, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : నేడు రామసముద్రం పోలీసు స్టేషన్ నందు వాహనాల బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ రవీంద్ర బాబు తెలిపారు. రామసముద్రం పోలీసు స్టేషన్ నందు పలు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను బహిరంగంగా వేలంపాట నిర్వహిస్తున్న వాహనాలను ఆసక్తి గల పాటదారులు వేలంపాటలో పాల్గొని వాహనాలను పాడుకోగలరని ఎస్ఐ అన్నారు. ఈ వేలంపాటలో నాలుగు చక్రాల వాహనం ఒకటి, మూడు చక్రాల వాహనం ఒకటి, 21 ద్విచక్రవాహనాలు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంపాట దారులు ప్రభుత్వం నిర్ణయించిన రుసుమును చెల్లించాలని తెలిపారు.

## బహుజన సమాజ పార్టీ కార్యాలయం ప్రారంభం

బంగారుపాలెం, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పక్కనే ప్రైవేట్ కార్యాలయంలో బహుజన సామాజిక కార్యాలయాన్ని చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ కె అశోక్ కుమారు. చిత్తూరు జిల్లా ఇన్చార్జి పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గం నాగేశ్వరావు. బి కుమార్ స్వామి. పూతలపట్టు అసెంబ్లీ కన్వీనర్ ఎం కృష్ణ. జిల్లా సీనియర్ సలహాదారులు ఎం బాబు. బీవీఎఫ్ జిల్లా కన్వీనర్ భాస్కర్. పూతలపట్టు అసెంబ్లీ ప్రెసిడెంట్ కె చంద్రకళ. పూతలపట్టు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నరసింహులు సీనియర్ సలహాదారులు కేక్ కుమార్. చిత్తూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ కి హేమాద్రి. బంగారుపాలెం మండల ప్రెసిడెంట్ కె వెంకటేశు.బిపిఎం మండల వైస్ ప్రెసిడెంట్ ఉపేంద్ర జనరల్ సెక్రెటరీ పి సతీష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాము సెక్రటరీ శ్రీదేవి బుజ్జమ్మ. ఆదరములో శుక్రవారం బహుజన సమాజ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి కార్యకర్త బహుజన పార్టీ కోసం పనిచేసే విధంగా చూడాలని అన్నారు. అలాగే పార్టీ కోసం అన్ని విధాల ముందుండి పనిచేసే విధంగా చూడడమే బహుజన పార్టీ ఉద్దేశమని అన్నారు. అలాగే భోజన పార్టీ కోసం ప్రతి కార్యకర్త ముందుండి పనిచేసే విధంగా చూడడమే మన దేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బహుజనపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

రామసముద్రం, ఫిబ్రవరి 10 మనం న్యూస్ : రామసముద్రం శ్రీనివాసపురం రోడ్డు లోని దాసర్లపల్లె సమీపంలో ఇద్దరు ద్విచక్ర వాహనదారు లు ఒకరికొకరు ఢీ కొనడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు దాసర్లపల్లె పల్లెకు చెందిన నరేష్ 40 రామసముద్రం నుండి సొంత ఊరు దాసర్లపల్లెకు తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా అనప్పల్లేకు చెందిన మంజు తన ద్విచక్ర వాహనంపై రామసముద్రంకు వస్తూ ఇద్దరు ఒకరినొకరు ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో నరేష్‌కు తీవ్ర గాయలుకాగా మంజు స్వల్పంగా గాయపడ్డారు. నరేష్‌ను రామసముద్రం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మదనపల్లె తరలించారు.

## చనమోలు వెంకట్రావుకు ఘనంగా 91వ జయంతి

మైలవరం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : దివంగత నేత, మాజీమంత్రి చనమోలు వెంకట్రావు 91వ జయంతిని మైలవరంలో వైకాపా నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మైలవరంలో చనమోలు వెంకట్రావు విగ్రహంతో పాటు దివంగత నేతల విగ్రహాలకు వైకాపా శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో చనమోలు వెంకట్రావు చిత్రపటానికి వైకాపా కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

మదనపల్లె, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : మదనపల్లె మండలం,బసినికొండ గ్రామ పంచాయితీ పుంగనూరు రోడ్డు,బైపాస్ సర్కిల్ నందు అంగ రంగ వైభవంగా శ్రీకృష్ణ దేవరాయుల విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ కార్యక్రమం బలిజ జె ఏ సి ఆధ్వర్యంలో జరిగింది.శుక్రవారం స్థానిక పుంగనూరు రోడ్డు వై జంక్షన్ నందు ఏర్పాటు చేసిన చేసిన కార్యక్రమానికి జెఏసి అధ్యక్షులు వై.ఎస్.మునిరత్నం అధ్యక్షతన కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మదనపల్లి పట్టణంతో మండలం నుండే కాకుండా పరిసర ప్రాంతాల నుండి తరలివచ్చారు.ఈ సందర్భంగా టిటిడి బోర్డు మెంబర్ పోకల అశోక్ కుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయుల విగ్రహ ప్రతిష్ఠ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంటు సభ్యులు మరియు పార్లమెంటు ప్యానల్ స్పీకర్ పి.వి.మిధున్ రెడ్డి మరియు మదనపల్లె శాసన సభ్యులు యం.నవాజ్ బాషా లు హాజరు కావాల్సి వున్నా ఎన్నికల ప్రవర్తన నియమావలి అమల్లోకి రావడం వలన రాలేక పోయారని పేర్కొన్నారు.బలిజల ఆరాధ్యదైవమైన శ్రీ కృష్ణదేవరాయుల విగ్రహ ప్రతిష్ఠ భూమి పూజకు బలిజ కులస్థులంతా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మదనపల్లిలో బలిజ సామాజిక వర్గమంతా ఎక్కతాటిపైనే వున్నదని, విగ్రహంలు రెండు ఏర్పాటు చేసిన అందరి లక్ష్యం ఐక్యంగా ముందుకు సాగడమే నన్నారు.బిజెపి నాయకులు సాయి లోకేష్ మాట్లాడుతూ జాతి ఐక్యతను చాటి చెబుతూ ముందుకు తీసుకెళ్లాడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతాయిన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జెఏసి అధ్యక్షులు వైఎస్ మునిరత్నంతో పాటు కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్యదినేత శ్రీకృష్ణదేవరాయ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజతో బలిజల చిరకాల స్వప్నం నెరవేరబోతొందని ప్రకటించారు.ఇదేవిధంగా విగ్రహం ఏర్పాటు చేయడానికి కలసికట్టుగా ముందుకు సాగుదామని స్పష్టం చేశారు.అంతకు ముందు మదనపల్లి పట్టణం నుండి బైపాస్ సర్కిల్ వై జంగ్షన్ వరకు ద్విచక్ర వాహనాలు ప్రదర్శన నిర్వహించడం జరిగింది.అలాగే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల గజేంద్ర,సాయి లోకేష్, వైఎస్ మునిరత్నం,రేగడి ప్రసాద్ కుమార్,గు ండాల రామచంద్ర, ఆకుల కృష్ణమూర్తి, కత్తి లక్ష్మన్న, బోర్వెల్ నాగరాజ, అండే శివ ప్రసాద్, రామచంద్ర, ఆంజనేయ కుమార్,నరేంద్ర, జయరామ్, బలపా వెంకటరమణ,కత్తి రాజు, శేఖర, చంద్రశేఖర్, కొండయ్య, కత్తికృష్ణమూర్తి, నర్రిబాబాయ్, రమణ,సర్పంచ్ ఆనంద పార్ధసారధి,మిడ్డింటి కిషోర్,కాకర్ల కృష్ణమూర్తి,ఐఎస్జీ బ్యాంకు రమణతోపాటు పలువురు పాల్గొన్నారు.

### జెఈఈ మెయిన్స్‌లో ఆకాష్

## బైజూస్ విద్యార్థి గణేష్ సాయి ప్రతిభ

తిరుపతి ప్రెస్ క్లబ్, ఫిబ్రవరి 10, మనం న్యూస్: తిరుపతిలోని ఆకాష్ బైజూస్ విద్యార్థి గణేష్ సాయి ఆర్ ఇటీవల జరిగిన జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జెఈఈ) మెయిన్ 2023 తొలి సీజన్లో 99.75 పర్సంటైల్ సాధించాడను ఆ సంస్థ రీజినల్ డైరెక్టర్ ధీరజ్ మిశ్రా తెలిపారు. ప్రపంచంలో అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షగా భావిస్తోన్న ఐఐటీ జెఈఈలో విజయం సాధించేందుకు గణేష్ ఆకాష్ బైజూస్ ఇనిస్టిట్యూట్లో క్లాస్రూమ్ ప్రోగ్రామ్లో చేరాడు. కాన్సెప్టను అర్థం చేసుకోవడంలో తాము పడిన కష్టం, లెర్నింగ్ షెడ్యూల్కు కట్టుబడి ఉండటమే టాప్ పర్సంటైల్ సాధించిన ఎలైట్ జాబితాలో చోటు సంపాదించుకోవడానికి కారణంగా గణేష్ అభివర్ణించాడు. ఆకాష్ ఇనిస్టిట్యూట్కు నేను ధన్యవాదములు చెబుతున్నాము. వారు నాకు అన్ని విధాలుగా సహాయపడ్డారు. కంటెంట్, కోచింగ్ పరంగా వారి తోడ్పాటు లేకుండా అతి తక్కువ సమయంలో విభిన్న బోధనాంశాలలో నేను ఎన్నో కాన్సెప్టను ఒడిసిపట్టలేను''అని అన్నాడు. గణేష్ను అభినందించిన ఆకాష్ బైజూస్ రీజనల్ డైరెక్టర్ ధీరజ్ మిశ్రా మాట్లాడుతూ జెఈఈ మెయిన్ 2023 కోసం దేశవ్యాప్తంగా 8.6 లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. పర్సంటైల్ టాపర్గా అతను సాధించిన విజయం , అతను పడిన కష్టం, అంకితభావం, అతని తల్లిదండ్రులు అం దించిన మద్దతు గురించి ఎంతో వెల్లడిస్తుంది. భవిష్యత్తో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాము'' అని అన్నారు. జెఈఈ (మెయిన్)ను రెండు సెషన్లలో నిర్వహించడం ద్వారా విద్యార్థులు తమ స్కోర్స్ మెరుగు పరుచుకునేందుకు పలు అవకాశాలు అందిస్తారు. జెఈఈ అడ్వాన్స్డ్ పరీక్షను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీలు)లో ప్రవేశానికి మాత్రమే నిర్వహిస్తే, జెఈఈ మెయిన్ను పలు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఎన్ఐటీలు), ఇతర కేంద్ర ప్రభుత్వ మద్దతు కలిగిన ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశం కోసం నిర్వహిస్తారు. జెఈఈ అడ్వాన్స్డ్ రాయాలంటే తప్పనిసరిగా జెఈఈ మెయిన్ రాయాల్సి ఉంటుంది. ఐఐటీ–జెఈఈ కోచింగ్ను పలు కోర్సు ఫార్మాట్లలో హై స్కూల్ మరియు హయ్యర్ సెకండరీ స్కూల్



విద్యార్థులకు ఆకాష్ బైజూస్ అందిస్తుంది. ఇటీవలి కాలంలో కంప్యూటర్ ఆధారిత శిక్షణను అభివృద్ధి చేయడంపై ఆకాష్ అధికంగా దృష్టి సారించింది. దీని ఐట్యుటర్ రికార్డెడ్ వీడియో లెక్చర్స్ అందిస్తుంది. ఇది స్వీయ అభ్యాసంకు తోడ్పడటంతో పాటుగా మిస్ అయిన లెక్చర్ను విద్యార్థులు పొందేందుకు సైతం తోడ్పడుతుంది. మాక్ టెస్టు వాస్తవ పరీక్షల వాతావరణం ప్రతిబింబించడం వల్ల, పరీక్షలను ఎదుర్కోవడంలో విద్యార్థులకు అవసరమైన విశ్వాసం అందిస్తుందన్నారు.

## మంచినీళ్ల గుంటకు మహర్దశ !

రేణిగుంట, ఫిబ్రవరి 10, మనం న్యూస్ ప్రతినిధి: రేణిగుంట పట్టణ నడిబొడ్డులో ఉన్న మంచినీళ్ల గుంటకట్ట ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉన్న ప్రదేశం అయితే కాలక్రమేనా మంచినీళ్ల గుంట వ్యర్థాలతో పిచ్చి మొక్కలతో అసాంఘిక కార్యక్రమాలకు అనువుగా ఉండడంతోపాటు ఆ ప్రాంతమంతా అస్తవ్యస్తంగా ఉండడంతో రేణిగుంట వాసులు ఆ ప్రాంతాన్ని పరిశుభ్రం చేయవలసిందిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మండల ఇంచార్జ్ శ్రీపవిత్ర రెడ్డి కి ఆ ప్రాంతాన్ని పరిశీలించమని ఆదేశించడంతో మండల ఇంచార్జ్ ఆ ప్రదేశాన్ని పరిశీలించిన అనంతరం మంచినీళ్లగుంట తుడా పరిధిలో వస్తుందని విషయం తెలుసుకుని తిరుపతి తుడా విభాగం అధికారులతో మాట్లాడడం వెను వెంటనే శ్రీపవిత్ర రెడ్డి సమక్షంలో ఆ ప్రాంతాన్ని తుడా కార్యదర్శి లక్ష్మి శుక్రవారం పరిశీలించి ఈ



ప్రాంతాన్ని సుందరీ కరంగా మార్చి త్వరలోనే ఇక్కడ పార్కును ఏర్పాటు చేస్తామని శ్రీపవిత్ర రెడ్డి కి హామీ ఇచ్చారు. శ్రీపవిత్రరెడ్డి మాట్లాడుతూ రేణిగుంట పట్టణానికి తలమానికమైన గుంట ప్రాంతం అతి త్వరలో సుందరీకరణంగా మారి రేణిగుంట వాసులకు అణువుగా ఇక్కడ పార్క్ ను ఏర్పాటు చేస్తామని, అలాగే ఈ పార్క్ ను ఏర్పాటు చేయడం వల్ల పట్టణ ప్రజలు సేద తీరడానికి అనువైన ప్రదేశం గాను ప్రశాంతం గాను ఉంటుందని అలాగే వయోవృద్ధులు మరియు వాకర్స్ కు మంచినీళ్ల గుంట అణువుగా ఉంటుందని ఇలాంటి ప్రదేశంలో పార్క్ ను ఏర్పాటు చేస్తున్న తుడా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు మండల ఇంచార్జ్, రేణిగుంట మండల వాసులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళితే వెనువెంటనే యుద్ధ ప్రాతిపదిక న అవసరాలను తీర్చే విధంగా ఎమ్మెల్యే కార్యాచరణ చేపడుతారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి, జువ్వల దయాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ సుజాత సర్పంచ్ నగేష్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ కో ఆప్షన్ సభ్యులు సుభాన్ రాజా వార్డు మెంబర్లు మండల అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి

# బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ...




చంద్రగిరి, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలకు శుక్రవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణజరిగింది.అంకురార్పణం సంద ర్భంగా శుక్రవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామి వారిని మేల్కొలిపి, కొలువు, పంచాంగ శ్రవణం, మూల వర్లకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు పుణ్యాహవచనం, మృత్సం గ్రహణం, సేనాధిపతి ఉత్సవం అనంతరం శాస్త్రోక్తంగా బ్రహ్మో త్సవాలకు అంకురార్పణం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, సూపరింటెండెంట్ చెంగల్రా యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 11వ తేదీ ధ్వజారోహణంతో శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఉదయం 6.30 నుండి 8.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు తిరుచ్చి ఉత్సవం జరుగనుంది. ఉదయం 8.40 నుండి 9 గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహిం చనున్నారు. అదేరోజు సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్సేవ, రాత్రి 7 నుండి 8 గంటల వరకు పెద్దశేషవాహన సేవజరుగనున్నాయి.ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు జరుగను న్నాయి. బ్రహ్మోత్సవాల కారణంగా ఆలయంలో అన్ని రకాల ఆర్జితసేవలను టిటిడి రద్దు చేసింది.

బ్రహ్మో త్సవాల్లో వాహనసేవల వివరాలు:తేదీ ఉదయం సాయంత్రం11-02-2023 ధ్వజారోహణం పెద్దశేష వాహనం12-02-2023

చిన్నశేష వాహనం హంస వాహనం

13-02-2023

సింహ వాహనం

ముత్యపుపందిరి వాహనం

14-02-2023

కల్పవృక్ష వాహనం సర్వభూపాల వాహనం

15-02-2023

పల్లకి ఉత్సవం(మోహినీ అవతారం)

గరుడ వాహనం

16-02-2023

హనుమంత వాహనం స్వర్ణరథం, గజ వాహనం

17-02-2023

సూర్యప్రభ వాహనం చంద్రప్రభ వాహనం

18-02-2023

రథోత్సవం

అశ్వవాహనం19-02-2023 చక్రస్నానం ధ్వజావరోహణం ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ హరికథలు, సంగీత కచేరీలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం నిధులు గిరిజన ప్రాంతంలో 20 నుండి 40 లక్షలకు పెంపు



డుంబ్రిగుడ, ఫిబ్రవరి10, మనం న్యూస్:ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయం పరిధిలో రూ.20 లక్షల కేటాయిస్తుంది. అయితే గిరిజన ప్రాంతంలో అభివృద్ధి వెనకబడి ఉండడంతో గిరిజన ప్రాంతం ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి గిరిజన ప్రాంతాల్లో రూ.40 లక్షలు కేటాయించాలని గిరిజన ఎమ్మెల్యేలు కోరగా ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో అభివృద్ధి పనుల కోసం ప్రతి సచివాలయం పరిధిలో రూ.40 లక్షలు ప్రభుత్వం కేటాయిస్తున్నట్లు తెలిపింది.గిరిజన ప్రాంతంలో అభివృద్ధి కోసం రూ.20 నుంచి 40 లక్షలకు కేటాయించడంతో హర్షం వ్యక్తం చేస్తూ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాలభిషేకం చేశారు. ఈ నిధులు నియోజకవర్గం పరిధిలో గల గిరిజన గ్రామాల్లో మంచినీరు, డ్రైనేజీ, సీసీ రోడ్డు వంటి మౌళిక సదుపాయాలు అభివృద్ధి పనులకోసం కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కిల్లో రామన్న, చినలబుడు సర్పంచ్ బురిడి ఉప్పెంద్ర, మండల కన్వీనర్ పట్టాసి సంపత్, మార్కెట్ డైరక్టర్ గురు, వైసీపీ నాయకులు నాయక్, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ విభాగం చైర్మన్ శాంతకుమారి డిమాండ్:**




డుంబ్రిగుడ, ఫిబ్రవరి 10, మనం న్యూస్: కాకినాడ జిల్లాలో కూలి పనులకు వెళ్లి ప్రమాద వశాత్తూ జరిగిన ప్రమాదంలో పాడేరు గిరిజన ప్రాంతానికి చెందిన కూలీలు మృతి చెందడం చాలా బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించి వారిని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ విభాగం చైర్మన్ శాంతకుమారి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వలన వేరే వేరే ప్రాంతాలలో ఉపాధి కోసం గిరిజనులు చాలా మంది పొట్టకూటి కోసం వెళ్తున్నారని అన్నారు. కాకినాడ పెద్దాపురం మండలం జి రంగంపేట గ్రామం అంబటి సుబ్బన్న ఆయిల్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వెచ్చంగి కృష్ణారావు, వెచ్చంగి నరసింగరావు, వెచ్చంగి సాగర్, కొర్ర రామారావు, కుర్తాడి బొంజుబాబు కుటుంబాలకు అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నుండి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నమని ఈ దుర్గాటన జరగడం చాలా దురదృష్టకరం మృతులకు ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగిందన్నారు. అదేవిధంగా పరిశ్రమ యజమానికి ప్రభుత్వం నుండి కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించి అన్ని విధాల ఆదుకోవడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పి చిన్నస్వామి, కాంగ్రెస్ పార్టీ యుడబ్ల్యూసి పాడేరు డివిజన్ అధ్యక్షుడు వంతాల గోపీనాథ్, అరకు మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆర్థికాభివృద్ధి సంక్షేమమే వైఎస్ జగన్ ధ్యేయం



కంచికచర్ల, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): పేదల ఆర్థిక అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగుతుందని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు తెలిపారు. మండల పరిధిలోని పరిటాల గ్రామంలో 'గడపగడపకు- మన ప్రభుత్వం' కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొండితోక ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల క్యాలెండర్ ను అందజేస్తూ - ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారని, రాష్ట్రంలో పారదర్శజాతక ,విలువలు, విశ్వసనీయతతో కూడిన పాలన సాగుతోందన్నారు , గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయలేదని గుర్తు చేశారు , వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి జోష్ణ, ఎంపీపీ మలక్ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి రమేష్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మార్త రజిని శ్రీనివాస్, నాయకులు చింతా రవీంద్ర, వేల్పుల శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కంచర్ల పద్మ, సచివాలయ సిబ్బంది -వాలంటీర్లు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎండుమిరప చోరీపై విచారణ జరపాలి



బళ్ళారి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): అహోరాత్రుల్లో శ్రమించి కష్టపడి రైతు పండించిన సుమారు 10 క్వింటల్ ఎండు, మిరపను, చోరీ ఘటనపై విచారణ జరిపి నేరస్తులను పట్టుకుని రైతుకు న్యాయం చేకూర్చాలంటూ, కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు, ధరూరు పురుషోత్తమ గౌడ శుక్రవారం జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ రంజిత్ కుమార్ బండారు కు ఫిర్యాదు చేశారు. ఆయన తెలిపిన వివరాల మేరకు బళ్ళారి గ్రామీణ పరిధిలోని మోకా గ్రామానికి చెందిన బసవరాజు అనే రైతు కనుకున్న రెండు ఎకరాల 45 సెంట్లు పొలంలో ఈసారి మిరప సాగు చేశాడు. పంట కోతకు వచ్చిన తర్వాత దాదాపు 15 రోజులు పొలంలో ఎండబెట్టాడు. యధావిధిగా బుధవారం రాత్రి ఎండు మిరప రాశికి టార్పాల్ కప్పి, ఇంటికి వచ్చాడు. గురువారం ఉదయం పొలంలో వెళ్లి చూస్తే మిరపరాశి మాయమైంది. చోరీకి గురి అయినట్టు తెలుసుకున్న రైతు బసవరాజు ఆందోళనలో ఆత్మహత్యకు పాల్పడేందుకు యత్నించగా సాటి రైతులు, ధైర్యం చెప్పి రైతు సంఘం నాయకుడు ధరూరు పురుషోత్తమ గౌడ వద్దకు తీసుకొని రాగా రైతులను ఎస్పీ వద్దకు తీసుకెళ్లి న్యాయం చేకూర్చాలని కోరారు. ఎందుకు సంబంధించి మోకా పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



గోరంట్ల, ఫిబ్రవరి 10 మనం న్యూస్: గోరంట్ల పట్టణంలోని గోరంట్ల కదిరి ప్రధాన రహదారి ప్రక్కన పట్టణ కన్వీనర్ ధనుంజయ రెడ్డి సోదరుడు సూర్యనారాయణ రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్ర మం జరిగింది. ఈ నూతన గృహప్రవేశ వేడుక కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, పెనుగొండ అసెంబ్లీ నియోజ కవర్గం ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్నారాయణ మండల వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ నూతన గృహ ప్రవేశ కార్య క్రమంలో ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప యాదవ్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ మెంబర్ డాక్టర్ భాషా, మండల సచివాలయం కన్వీనర్ కోట్లో రంగారెడ్డి, కురుబ సత్యనారాయణ, జొన్నా ఆంజనేయులు, మిక్చర్ కృష్ణారెడ్డి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.


## 50వ రోజుకు చేరుకున్న రైతుల పోరాటం



బళ్ళారి, ఫిబ్రవరి 10 మనం న్యూస్: ఎటిపి 4 వ్యవసాయ రుణాల వసూలులో ప్రగతి కృష్ణ గ్రామీణ బ్యాంక్ వ్యవహరిస్తున్న విధానానికి నిరసనగా కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం హ సురు సేన ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటం, 50వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రైతు సంఘం ఆధ్వర్యంలోశుక్రవారం రైతులు నగరంలోని ప్రధాని వీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉదయం ర్యాలీ హవం భావి, దుర్గమ్మ సర్కిల్, రాయల్ సర్కిల్, ఏపీఎంసీ, మోతీ సర్కిళ్ల మీదుగా, జిల్లా అధికారి కార్యాలయం చేరింది. కార్యాలయం ఆ వరణంలో, రైతులను ఉద్దేశించి అధ్యక్షుడు మాధవరెడ్డి మాట్లాడుతూ, జాతియ బ్యాంకులు ఇప్పటికేవ్యవసాయ రుణమాఫీలో,సానుకూలంగా స్పందిస్తున్నట్టు, కానీ కర్ణాటక గ్రామీణ బ్యాంక్ సిబ్బంది వ్యవహరి స్తున్న తీరు సరిగా లేదన్నారు. కర్ణాటక గ్రామీణబ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎదుట గత 50 రోజుల నుండి రైతులు నిరాహార దీక్షలు చేస్తున్న, మేనేజ్మెంట్ పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. అందువల్ల ప్రజలకు తెలియజేసేందుకు కోసం బైక్ ర్యాలీ నిర్వహిం చినట్టువి వరించారు. అనంతరం జిల్లా అధికారికి వినతిపత్రం సమర్పించి. యధావిధిగాగాంధీ ఉన్న కర్ణాటక ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించేందుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కులమతాలకు తావులేకుండా జగనన్న సంక్షేమ పథకాలు

**- ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి**



గార్లదిన్నె, మనం న్యూస్ : చంద్రబాబు నాయుడు హయాంలో మీకెంత? నాకెంత? మనవాడికెంత? ఇదే పద్ధతిలో పనులు, పథకాలు, పదవుల పంపకాలు జరిగేవి, మరి నేడు జగనన్న పాలనలో నీ, నా అనే భేదం లేకుండా, కులమతాలకు తావు లేకుండా, ముఖ్యంగా పార్టీల వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక నిఖార్సయిన ప్రజా నాయకుడు, ముఖ్యమంత్రి మన జగనన్న ఒక్కరేనని ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు.పుట్లూరు మండల కేంద్రంలో సచివాలయం కన్వీనర్లు,వాలం టీర్లు, గృహసారథుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేం అంత చేశాం, ఇంత చేశాం, అబ్బో బహ్మాండం అంటుంటారు కదా ! మరి అంతచేసినప్పుడు ఎందుకు గెలవలేదు? 23 సీట్లకే ఎందుకు పడిపోయారు? జగనన్నకి 151 సీట్లు ఎలా వచ్చాయి? చెప్పేటప్పుడు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోలేరా? అని అడిగారు. ఒక్కముక్కలో చెప్పాలంటే వాళ్లకి సిగ్గులేదని అన్నారు. మీ జీవితాల్లో ఇన్ని ఎన్నికలు చూశారు కదా! ప్రతీసారి ఒకరికి ఓటు వేయడం, ఐదేళ్లు బాధపడటం అప్పుడే మరిచిపోయారా? అని అడిగారు. ఇప్పుడు జగనన్న పాలనలో తనేం చెప్పాడో, ఆ చెప్పిందే చేయడం ఇంతకుముందు పాలకుల్లో చూశారా? మీరే ఆలోచించండి అని అన్నారు.ఇప్పుడిచ్చే జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మళ్లీ మనందరం జగనన్ననే గెలిపించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా పేదవాడికి అందే ప్రతిపైసా నేరుగా వారి అకౌంట్లలోనే జమ కావడం ఎక్కడైనా చూశామా? అని అడిగారు. ఇది ప్రజాస్వామ్య చరిత్రలోనే నూతనాధ్యాయం అని అన్నారు. పేదవాడికి అండగా ఉండే నాయకుడు కావాలి. వారు పేదరికం స్థాయి నుంచి పైకి రావాలి. వారి ఉన్నత భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలి. అలా చేసినవాడే నిజమైన ప్రజా నాయకుడు అవుతాడు. అతనే మన జగనన్న అని తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



హిందూపురం, ఫిబ్రవరి 10 మనం న్యూస్: హిందూపురం పట్టణం బాలాజీ నగర్ లో వెలిసిన శ్రీ వెంకటరమణ స్వామి ఆలయ 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్ర వారం ఆశేష భక్తుల నడుమ వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటరమణ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమంత్రాలతో వెంకటరమణ స్వామి మూలవిరాట్ వారికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు .వివిధ రకాల పూలంకరణతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కలశ స్థాపన మహాగణపతి హోమం మృత్యుంజయ హోమం సుదర్శన హోమం పూర్ణాహుతి హోమాలు గావించారు అనంతరం ఆశేష భక్తుల నడుమ మేళ తాళాలతో వేదమంత్రాలతో హిందూ సాంప్రదాయ బద్ధంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటరమణ స్వామి వారికి కళ్యాణోత్సవం గావించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని స్వామివారి కి పూజల గావించి స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించి తమ భక్తినిచాటుకున్నారు భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ పి ఆర్ ఆర్ సుబ్రహ్మణ్యం ట్రెజరర్ఎస్ ప్రసాద్ సెక్రటరీ ఎస్ పి ఆంజనేయులు కార్యవర్గ సభ్యులు నామ్ రవి ప్రకాష్ కలిపి వెంకటేష్ రాజా రత్నయ్య అర్చకుడు సందీప్ భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## అగళి మోడల్ స్కూల్ కస్తూరిబాగాంధీ పాఠశాలలు అకస్మిక తనిఖీ

**- ఎమ్మెల్యే తిప్పేస్వామి**



అగళి,పిబ్రవరి 10,మనం న్యూస్: మండల కేంద్రమైన అగళిలోని మోడల్ స్కూల్,కస్తూరి బాగాంధీ పాఠశాలలను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అకస్మిక తనిఖీలు చేపట్టారు. ఉపాధ్యా యులు,సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.అనంతర పాఠశా లలో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అదేవిదంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా? లేదా? అంటూ విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ విద్యార్థులపట్ల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయు లు,సిబ్బంది ప్రత్యేక శ్రద్ధకనబర్చాలని పాలు సూచనలు,సలహాసలు అందించారు.నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ఉపేక్షించే ప్రసక్తేలేదన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్ళు,అధ్యాపకులు,ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## శింగనమల హెల్త్ సెంటర్ లో సంబరాలు



శింగనమల( మనం న్యూస్) : నియోజకవర్గ కేంద్రంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, సీహెచ్ సీ పర్యవేక్షణ అధికారి సర్జన్ డాక్టర్ రమణా నాయక్, ఆసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మేన్ డాక్టర్ నీలం శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ రమణానాయక్ ఆధ్వర్యంలో 100 ఆపరేషన్లు పూర్తయి 108 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తయిన సందర్భంగా అందరి సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నట్లు తెలి యజేశారు. శింగనమల ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పేద ప్రజలకు వైద్యం అందించటంలో ముందుంటామని తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కోఆప్షన్ సభ్యులు మర్తాడు ఆలీభాషా,ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదాని ఆస్తులు జప్తు చేయాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున**




రాప్తాడు మనం న్యూస్ ఫిబ్రవరి 10: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ఆదాని ఆర్థిక అవకతవకలకు వ్యతిరేకంగా రాప్తాడు తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రాప్తాడు మండల కార్యదర్శి ఆర్ రవీంద్ర అధ్యక్ష వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ చిరుతల మల్లికార్జున గారి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2023 24 సంవత్సరం ఆర్థిక బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడం జరిగినది. మోడీ బినామిలకు కుప్పలు తిప్పలుగా బ్యాంకుల ద్వారా సాయం అందిస్తున్న మోడీ ,మోడీ గారి బినామీ అయిన ఆదాని గారి ఒక్కరోజు ఆదాయం వచ్చేసి 1660 కోట్లు ఆదాయం రావడం జరిగినది. అలాగే 30 పైన కంపెనీలు షేర్లు పెట్టి కొనడం జరిగినది. అందులో ముఖ్యమైనవి దేశంలోని ఓడరేవులన్నీ ఆంధ్రలో ఉన్న రెండు ఓడరేవులు గంగవరం కృష్ణపట్నం., ఎయిర్పోర్టు, కరెంటు, సిమెంటు,బొగ్గు దేశ వ్యాప్తంగా ఆదాని వద్ద ఉన్నాయి.అలాగే దేశంలోని బ్యాంకులో నుంచి అందులో ముఖ్యంగా మూడు బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 29 వేల కోట్లు బ్యాంక్ ఆఫ్ బరోడా 5 వేల కోట్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ 7 వేల కోట్లు మిగతా బ్యాంకులతో కలిపి 81,000 కోట్లు అప్పు తీసుకోవడం జరిగినది. అలాగే ఎల్ఐసి ప్రజల డబ్బులు 77 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి షేర్లు కొనుక్కోవడం జరిగినది. ఇలా వారి బినామీలు అయినా ఆదాన్ని 2014 ముందు ప్రపంచ దేశాలలో సంపన్నులలో 60 9 స్థానంలో ఉన్న ఆదానివి 2022 సంవత్సరానికి ప్రపంచంలో ఉన్నత్యంత దనికుల్లో దెం వస్తానంలోకి వచ్చినవారు. సామాన్యుడు మాత్రం ఇబ్బందులు పడుతున్నారు.


## మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు

**- మొదటి,రెండవ సంవత్సరపు పబ్లిక్ థియరీ పరీక్షలు**

**- ఈనెల 20 నుండి మార్చి 7 వరకు ఒకేషనల్ కోర్సుల మొదటి, రెండవ సంవత్సరపు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ**

**- ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు ఇంటర్మీ డియట్ రెండవ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ**

**- పరీక్షల ను పకడ్బందీగా నిర్వహించండి - డిఆర్ఓ**

చిత్తూరు, ఫిబ్రవరి 10, మనం న్యూస్: జిల్లాలో మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు ఇంటర్మీడి యట్ మొదటి మరియు రెండవ సంవత్సరపుపబ్లిక్ థియరీ ఎగ్జామి నేషన్స్ జరుగునని ఈ పరీక్షలకు ముం దు గా నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలను పగడ్బందీ గా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధి కారి ఎన్.రాజశేఖర్ పేర్కొన్నారు..శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ నందు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ఆర్ ఐ ఓ రమేష్ ,ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు..ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడు తూ మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు జరుగు ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం పబ్లిక్ థియరీ పరీక్షలకు ముందుగాఈనెల 20 నుండి మార్చి 7 వరకు ఒకేషనల్ కోర్సులమొదటి, రెండవ సంవత్సరపుప్రాక్టికల్ పరీక్షలు, ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు ఇంటర్మీ డియట్ రెండవ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ జరగనున్నదని ఈ పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమ న్వయంతో పని చేయాలని, పరీక్షల నిర్వహణకు అవ సరమైన అన్ని ఏర్పాట్లు చేయాలనన్నారు పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా మరియు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు..ఒకేషనల్ కోర్సులకు సంబంధించి ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న 7079 (మొదటి సంవత్సరం విద్యార్థులు 3563, రెండవ సంవత్సరం విద్యార్థులు 3516 మంది) విద్యార్థులకు ప్రాక్టి కల్స్ నిర్వహణ 58 కాలేజీలలో నిర్వహించనున్నట్లు, ఇం టర్మీడియట్ చదువు తున్న రెండో సంవ త్సరపు 25031 మంది విద్యార్థులకు 240 కాలేజీలలో ప్రాక్టికల్స్ పరీక్షల నిర్వహణ చేయనున్నట్లు ఆర్ఐఓ వివరించారు. ఈ సమావేశంలో డీఈఓ విజయేంద్ర రావు, డిఐఇఓ దయానంద రాజు, ట్రాన్స్కో డి ఈ శేషాద్రి రెడ్డి, ఇతర సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ లు తదిత రులు పాల్గొన్నారు.

## స్మిత్ చేజార్చినా.. రోహిత్ శర్మను కమిన్స్ వదల్లేదు



నాగ్‌పూర్: ఆస్ట్రేలియాతో తొలి టెస్టో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ (212 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్సులతో 120) అసాధారణ పోరాటానికి తెరపడింది.ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బౌలింగ్లో రోహిత్ క్లీన్ బౌల్ అయ్యాడు. స్టీవ్ స్మిత్ రూపంలో లైఫ్ లభించినా రోహిత్ అందిపుచ్చుకోలేకపోయాడు. స్పిన్నర్లను రోహిత్ శర్మ సమర్థవంతంగా ఆడటంతో అతని వికెట్ కోసం శతవిధాల ప్రయత్నించిన కమిన్స్.. చివరకు తానే బంతిని అందుకొని ఫలితాన్ని అందుకున్నాడు. కమిన్స్ వేసిన 80వ ఓవర్ మూడో బంతికి రోహిత్ శర్మ స్లిప్ క్యాచ్ ఇవ్వగా.. స్టీవ్ స్మిత్ నేలపాలు చేశాడు. ఆఫ్ స్టంప్ దిశగా వేసిన బంతి రోహిత్ బ్యాట్ ఎడ్జ్ తీసుకొని స్లిప్ వైపు దూసుకెళ్లింది. ఈ లాలిపాప్ క్యాచ్ను అందుకోవడంలో స్మిత్ విఫలమవ్వగా.. రెండు పరుగులు వచ్చాయి. బంగారం లాంటి అవకాశాన్ని స్మిత్ నేలపాలు చేశాడని కామెంటేటర్లు చెబుతుండగానే.. రోహిత్ క్లీన్ బౌల్ అయ్యాడు. కమిన్స్ వేసిన ఆఫ్ స్టంప్ లెంగ్త్ బాల్ అతని ఆఫ్ వికెట్ను ఎగరగొట్టేసింది. రోహిత్ బ్యాట్, ప్యాడ్ గ్యాప్ నుంచి బంతి దూసుకెళ్లింది. దాంతో స్టీవ్ స్మిత్ ఊపిరి పీల్చుకున్నాడు. రోహిత్ శర్మ వికెట్తో 6వ వికెట్కు నమోదైన 61 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. 77/1 ఓవ్వర్నైట్ స్కోర్తో రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్..ఆసీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. రోహిత్కు అండగా నిలిచిన అశ్విన్ (23) ముర్ఫీ బౌలింగ్లో ఎల్బీగా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(12)తో రోహిత్ మరో వికెట్ పడకుండా ఆడటంతో భారత్ 151/3 ఓవ్వర్నైట్ స్కోర్తో లంచ్ బ్రేక్ వెళ్లింది. లంచ్ విరామం తర్వాత తొలి బంతికే విరాట్ కోహ్లీ (12) ముర్ఫీ బౌలింగ్లో కీపర్ క్యాచ్గా వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన జడేజాతో రోహిత్ పోరాడాడు. ఈ క్రమంలోనే ముర్ఫీ బౌలింగ్లో బౌండరీ బాది సెంచరీ సాధించాడు. టెస్టో 9వ సెంచరీ బాదిన రోహిత్.. ఓవరాల్గా 43వ శతకాన్ని ఖాతాలో వేసుకున్నాడు. టెస్ట్ కెప్టెన్గా తొలి సెంచరీ బాదిన రోహిత్.. మూడు ఫార్మాట్లలో కెప్టెన్గా శతకం బాదిన తొలి భారత ప్లేయర్గా నిలిచాడు. ప్లేయర్గా కెప్టెన్గా మూడు ఫార్మాట్లలో సెంచరీలు బాదిన ఏకైక ప్లేయర్గా నిలిచాడు. ఆస్ట్రేలియాపై అత్యధిక సెంచరీలు బాదిన ఓపెనర్గా సచిన్(9) సరసన నిలిచాడు.

# రోహిత్ శర్మను ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది నేనే: ఎమ్మెస్కే ప్రసాద్





నాగ్‌పూర్: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ప్రశంసల జల్లు కురిపించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టో రోహిత్ శర్మ అసాధారణ బ్యాటింగ్తో ఆకట్టుకున్నాడని కొనియాడాడు.బ్యాటింగ్కు ప్రతికూలంగా ఉన్న వికెట్పై సెంచరీ చేయడం ఆశామాషీ వ్యవహారం కాదని, ఈ తరహా వికెట్లపై ఎలా బ్యాటింగ్ చేయాలో రోహిత్ అందరికి సూచించాడని తెలిపాడు. ఇక రోహిత్ శర్మ సెంచరీలో తమకు కూడా క్రెడిట్ ఇవ్వాలని, అతన్ని ఓపెనర్గా ప్రమోట్ చేసింది తన సారథ్యంలోని సెలెక్షన్ కమిటీనే అని గుర్తు చేశాడు.

**మాకు క్రెడిట్ ఇవ్వాలి..**

తొలి టెస్ట్ రెండో రోజు ఆట అనంతరం స్టార్ స్పోర్ట్స్ తెలుగు పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్లో మాట్లాడిన ఎమ్మెస్కే ప్రసాద్.. రోహిత్ శర్మ ఇన్నింగ్స్ను కొనియాడుతూ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'రోహిత్ శర్మ సెంచరీలో మాకు కూడా క్రెడిట్ ఇవ్వాలి. మా సెలెక్షన్ కమిటీనే అతన్ని ఓపెనర్గా ప్రమోట్ చేసింది. ఆ సమయంలో టెస్ట్ ఓపెనర్లుగా పృథ్వీ షా, మురళీ విజయ్ తడబడుతుండటం... మరోవైపు పుజారా, రహానే, కోహ్లీలతో మిడిలార్డర్ బలంగా ఉండటంతో మా సెలెక్షన్ కమిటీ రోహిత్ శర్మను ఓపెనర్గా ఆడిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేసింది.

**మిడిలార్డర్ బలంగా ఉండటంతో..**

వెంటనే అప్పటి కెప్టెన్ కోహ్లీ, కోచ్ రవిశాస్త్రితో పాటు రోహిత్ శర్మతో స్పెషల్ మీటింగ్ ఏర్పాటు చేశాం. ఓపెనర్గా ఆడుతావా? అని రోహిత్ను కోరగా.. ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసేందుకు తాను సిద్దమని చెప్పాడు. సౌతాఫ్రికాతో సిరీస్లో ఓపెనర్గా బరిలోకి దిగిన రోహిత్ అదరగొట్టాడు.ఆ సిరీస్లో 500 ప్లస్ పరుగులు చేసి భారత్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు అదే జోరును కొనసాగిస్తున్నాడు.' ఎమ్మెస్కే ప్రసాద్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్గా మారాయి.

**రోహిత్ శర్మ సెంచరీ..**

ఇక 77/1 ఓవ్వర్నైట్ స్కోర్తో టీమిండియా రెండో రోజు ఆటను కొనసాగించగా.. రోహిత్ శర్మ(212 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్సులతో 120) సెంచరీతో చెలరేగాడు. ఓవైపు బ్యాటర్లంతా విఫలమవ్వగా.. మరోవైపు అసాధారణ ఆటతీరుతో కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. అతనికి తోడుగా ఆల్రౌండర్లు రవీంద్ర జడేజా(170 బంతుల్లో 9 ఫోర్లతో 66 బ్యాటింగ్), అక్షర్ పటేల్(102 బంతుల్లో 8 ఫోర్లతో 52 బ్యాటింగ్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 114 ఓవర్లలో 7 వికెట్లకు 321 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ముర్ఫీ(5/82) ఐదు వికెట్ల ఘనతను అందుకోగా.. నాథన్ లియోన్, ప్యాట్ కమిన్స్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం భారత్కు 144 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

## టీమిండియాకు షాక్.. చివరి టెస్టులకు కూడా స్టార్ దూరం?



ఆస్ట్రేలియా సిరీస్లో అదిరే ఆరంభం పొందిన టీమిండియాకు గట్టి షాక్ తగిలింది. వెన్నునొప్పి నుంచి కోలుకుంటూ టీమిండియాకు చాలా కాలంగా దూరంగా ఉంటున్న జస్ప్రీత్ బుమ్రా మరికొంత కాలం పాటు జట్టులో చేరడం అసాధ్యమని తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అతను చాలా కీలకం అవుతాడని అంతకుముందు నిపుణులు భావించారు. కానీ గాయం నుంచి అతను పూర్తిగా కోలుకోలేదు. దీంతో తొలి రెండు టెస్టులకు ప్రకటించిన జట్టులో అతనికి చోటు దక్కలేదు.అయితే చివరి రెండు టెస్టులకు అతను అందుబాటులో ఉంటాడని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత జరిగే వన్డే సిరీస్లో కూడా బుమ్రా ఆడతాడని కొందరు చెప్పారు. అయితే ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, బుమ్రా పూర్తి ఫిట్నెస్ సాధించడానికి మరికొంత సమయం పడుతుందట. దీంతో ఆసీస్తో జరిగే చివరి రెండు టెస్టులకు కూడా అతను దూరం అవుతున్నట్లు బీసీసీఐ వర్గాలు చెప్తున్నాయి. దీనిపై ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటనా రాకపోవడం గమనార్హం. కొన్నిరోజులుగా నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్సీయే)లో ఫుల్ టిల్ట్ బౌలింగ్ సెషన్స్లో బుమ్రా పాల్గొంటున్నాడని సమాచారం. ఈ క్రమంలో అతనికి వెన్నులో ఎలాంటి ఇబ్బంది ఎదురు కాలేదని, అదే ప్రస్తుతానికి శుభవార్త అని ఎన్సీయే వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో ఆసీస్తో వచ్చే నెలలో జరిగే వన్డే సిరీస్లో అయినా అతను ఆడతాడా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ విషయంలో అప్పుడే నిర్ణయం తీసుకోకూడదని బీసీసీఐ భావిస్తోందట.ఈ ఏడాది చివర్లో వన్డే వరల్ కప్ ఉన్న నేపథ్యంలో టీమిండియాకు బుమ్రా చాలా కీలకం కానున్నాడు. కాబట్టి అతని విషయంలో రిస్క్ తీసుకోకూడదని బీసీసీఐ అనుకుంటోంది. కానీ వన్డేలకు బుమ్రా మళ్లీ అలవాటు పడటం, ఫామ్ అందుకోవడం చాలా ముఖ్యం. అందుకని ఆసీస్తో వన్డే సిరీస్లో అతన్ని ఆడించే అవకాశం ఉంది. ఈ విషయంపై వచ్చే వారంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారని సమాచారం.

# శతక్కొట్టిన రోహిత్.. అదరగొట్టిన ఆల్‌రౌండర్లు! భారత్‌కు భారీ ఆధిక్యం




నాగ్‌పూర్: ఆస్ట్రేలియాతో తొలి టెస్టో టీమిండియా తన జోరు కొనసాగిస్తోంది. రెండో రోజు ఆటలోనూ రోహిత్ సేన ఆధిపత్యం చెలాయించింది.

కెప్టెన్ రోహిత్ శర్మ(212 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్సులతో 120) సెంచరీతో చెలరేగగా.. ఆల్రౌండర్లు రవీంద్ర జడేజా(170 బంతుల్లో 9 ఫోర్లతో 66 బ్యాటింగ్), అక్షర్ పటేల్(102 బంతుల్లో 8 ఫోర్లతో 52 బ్యాటింగ్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు.

దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 114 ఓవర్లలో 7 వికెట్లకు 321 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ముర్ఫీ(5/82) ఐదు వికెట్ల ఘనతను అందుకోగా.. నాథన్ లియోన్, ప్యాట్ కమిన్స్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం భారత్ 144 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. మరో 50 పరుగుల ఆధిక్యం అందుకుంటే దాదాపు ఈ మ్యాచ్ భారత్ వశమైనట్లే.

**అశ్విన్ దూకుడు.. భారత్కు శుభారంభం..**

77/1 ఓవ్వర్నైట్ స్కోర్తో రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్.. ఆసీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. కెప్టెన్ రోహిత్ శర్మకు అండగా అశ్విన్ రాణించాడు. ఓ సిక్స్, రెండు బౌండరీలతో అటాకింగ్ గేమ్ ఆడాడు. క్రీజులో సెట్ అవుతున్న ఈ జోడీని ముర్ఫీ విడదీసాడు.అశ్విన్(23)ను వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు.అంపైర్ ఔటివ్వకపోయినా.. రివ్యూ తీసుకొని ఆసీస్ ఫలితం సాధించింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన చతేశ్వర్ పుజారా(7) ఆసీస్ ట్రాప్లో పడ్డాడు. ఫైన్ లెగ్ ఫీల్డర్తో వ్యూహం రచించిన ఆసీస్ పుజారాను బుట్టలో వేసుకుంది.

**కోహ్లీ, సూర్య, శ్రీకర్ విఫలం..**

దాంతో క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(12)తో రోహిత్ మరో వికెట్ పడకుండా ఆడటంతో భారత్ 151/3 ఓవ్వర్నైట్ స్కోర్తో లంచ్ బ్రేక్ వెళ్లింది. లంచ్ విరామం తర్వాత తొలి బంతికే విరాట్ కోహ్లీ (12) ముర్ఫీ బౌలింగ్లో కీపర్ క్యాచ్గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన అరంగేట్ర ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ బౌండరీతో జోరు కనబర్చాడు.కానీ లయన్ స్టన్నింగ్ డెలివరీకి క్లీన్ బౌల్ అయ్యాడు. దాంతో 168 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన భారత్.. ఆలౌట్ అవుతుందా? అనిపించింది. కానీ క్రీజులోకి వచ్చిన జడేజాతో రోహిత్ పోరాడాడు. ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగిన రోహిత్..ముర్ఫీ బౌలింగ్లో బౌండరీ బాది సెంచరీ సాధించాడు. రోహిత్కు ఇది 9వ టెస్ట్ సెంచరీ కాగా.. ఓపెనర్గా 6వ టెస్ట్ శతకం.

**అదరగొట్టిన జడేజా, అక్షర్**

మరోవైపు జడేజా సైతం పిచ్కు తగ్గట్లు బ్యాటింగ్ చేస్తూ నిలదొక్కుకున్నాడు. ఈ జోడీని విడదీసేందుకు విశ్వ ప్రయత్నం చేసిన కెప్టెన్ కమిన్స్.. చివరకు తానే రంగంలోకి దిగాడు. అద్భుత డెలివరీతో రోహిత్ ఆటకు బ్రేక్లు వేసాడు. స్మిత్ క్యాచ్ చేజార్చినా.. క్లీన్ బౌల్డ్తోనే రోహిత్ను పెవిలియన్ చేర్చాడు. దాంతో 6వ వికెట్కు నమోదైన 61 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం బ్యాటింగ్కు వచ్చిన శ్రీకర్ భరత్(8)సైతం నిరాశపరిచాడు.

అక్షర్ పటేల్ సాయంతో 114 బంతుల్లో రవీంద్ర జడేజా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అక్షర్ సైతం ఆసీస్ బౌలింగ్ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. 8 బౌండరీలతో 94 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోవడంతో భారత్ పటిష్ట స్థితిలో నిలిచింది. ఆట చివరి ఓవర్లో జడేజా ఇచ్చిన క్యాచ్ను స్మిత్ నేలపాలు చేశాడు.

## మరోసారి ఈ మాస్ డైరెక్టర్‌తో బాలయ్య.?



ప్రస్తుతం నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన లేటెస్ట్ హిట్ చిత్రం వీరసింహా రెడ్డి కోసం తెలిసిందే. దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కించిన యాక్షన్ అండ్ ఎమోషనల్ చిత్రం బాలయ్య కెరీర్ లో అఖండ తర్వాత మరో హిట్ గా నిలిచింది. ఇక వరుస హిట్స్ తో ఫామ్ లో ఉన్న బాలయ్య నెక్స్ట్ తన 108 సినిమాని దర్శకుడు అనీల్ రావిపూడి తో ప్లాన్ చేయగా దీనిపై కూడా సాలిడ్ హైప్ ఉంది. ఇక ఈ సినిమా తర్వాత బాలయ్య ఏ దర్శకుడు తో వర్క్ చేస్తారు అనేది ఆసక్తిగా మారింది. అందుకు ఆల్రెడీ యంగ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ తో సినిమా చేసే ఛాన్స్ ఉందని టాక్ వచ్చింది. ఇక ఇపుడు అయితే మాస్ దర్శకుడు పూరి జగన్నాథ్ కి బాలయ్య మరోసారి ఛాన్స్ ఇచ్చినట్టుగా కొన్ని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇది వరకే వీరి కాంబోలో వచ్చిన పైసా వసూల్ చిత్రం అంతగా రాణించకపోయినప్పటికీ బాలయ్య పూరి తో మళ్ళీ వర్క్ చేయడానికి ఆసక్తి కనబరిచారు. మరి ఈ సెన్సేషనల్ కాంబో అయితే మళ్ళీ రిపీట్ అవుతుందో లేదో కాలమే నిర్ణయించాలి.

## ఆసక్తికరంగా బిచ్చగాడు - 2 'స్నీక్ పీక్' ట్రైలర్




ఏడేళ్ల క్రితం విజయ్ ఆంటోనీ హీరోగా శశి దర్శకత్వంలో తెరకెక్కిన బిచ్చగాడు మూవీ ఎంతో పెద్ద సక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇక ఈమూవీకి ఇటీవల సీక్వెల్ ని ప్రారంభించారు విజయ్. ఆయన స్వయంగా నటిస్తూ, దర్శకత్వం వహించిన బిచ్చగాడు 2 నుండి ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై మంచి అంచనాలు ఏర్పరిచాయి.ఇక నేడు కొద్దిసేపటి క్రితం ఈ మూవీ నుండి మొదటి 3.52 నిమిషాల నిడివి గల స్నీక్ పీక్ ట్రైలర్ ని యూట్యూబ్ లో విడుదల చేసారు మేకర్స్. బ్రెయిన్ ట్రాన్స్ ప్లాంటేషన్ వంటి ఆసక్తికర ఎలిమెంట్స్, ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్స్ తో తెరకెక్కిన ఈ స్నీక్ పీక్ కి ఆడియన్స్ నుండి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. కాగా మనీ ఈజ్ ఇంజురియస్ టూ ద వరల్ అనే కాన్సెప్ట్ తో రూపొందిన బిచ్చగాడు 2 మూవీ సమ్మర్ 2023 కానుకగా ఈ మూవీ రిలీజ్ కానుంది. విజయ్ ఆంటోని ఫిలిమ్స్ కార్పొరేషన్ సంస్థపై ఫాతిమా విజయ్ ఆంటోని ఈ మూవీని భారీ స్థాయిలో నిర్మించారు.

మనం సినిమా

## శాకుంతలం కొత్త రిలీజ్ డేట్ వచ్చేసింది




స్టార్ హీరోయిన్ సమంత మెయిన్ లీడ్ లో నటించిన తన లాస్ట్ సినిమా యశోదతో తన కెరీర్ లో భారీ హిట్ అందుకోగా దీని తర్వాత సమంత నుంచి రానున్న లేటెస్ట్ చిత్రం శాకుం తలం కూడా ఒకటి. ఈ సినిమా కూడా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కి ప్లాన్ చేస్తుండగా దీనిని ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ భారీ బడ్జెట్ తో తెరకెక్కించారు. అయితే ఈ సినిమా అనుకున్నట్టుగా మాత్రం రిలీజ్ డేట్కి వాయిదా పడుతూ వస్తుంది. ఇక ఫైనల్ ఆ అయితే మేకర్స్ ఇప్పుడు సరికొత్త డేట్ ని అనౌన్స్ చేశారు. నిజానికి ఈ ఫిబ్రవరి రెండో వారం లోనే రిలీజ్ కావాల్సి ఉన్న ఈ చిత్రం వచ్చే నెల ఏప్రిల్ 14న రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ సినిమాలో సమంత మరో అద్భుతమైన రోల్ లో నటించగా తనకి మేల్ లీడ్లో దేవ్ మోహన్ నటించాడు. అలాగే మణిశర్మ సంగీతం అందించగా దిల్ రాజు మరియు గుణ ఆరట్స్ వారు సంయుక్తంగా నిర్మాణం వహించారు.

## వినరో భాగ్యము విష్ణుకథ ఆడియో లాంచ్‌కి డేట్ ఫిక్స్




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మరియు కాశ్మీరా పరదేశి ప్రధాన జంటగా నటించిన రాబోయే తెలుగు చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ, ఫిబ్రవరి 17, 2023న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కి సిద్ధమవుతోంది. యాక్షన్ కామెడీ డ్రామాకి మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం తిరుపతిలో జరగనుందని తాజాగా చిత్ర నిర్మాతలు సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈవెంట్ ఫిబ్రవరి 12, 2022న సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది. లాంచ్ ఈవెంట్కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ఎఅ2 పిక్చర్స్ బ్యానర్పై బన్నీ వాస్ నిర్మించిన ఈ సినిమా లో మురళీ శర్మ, ఆమని, దేవి ప్రసాద్, ప్రవీణ్, ఎల్బి శ్రీరామ్ మరియు ఇతరులు ప్రముఖ పాత్రలు పోషించారు. చైతన్ భరద్వాజ్ సంగీత దర్శకుడు కాగా, డేనియల్ విశ్వాస్ సినిమాటోగ్రఫి అందిస్తున్నారు.

## వెన్నెల వానను తలపిస్తున్న ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి టీజర్




**వేడుకగా జరిగిన ' ఫలానా అబ్బాయి - ఫలానా అమ్మాయి' టీజర్ విడుదల వేడుక**

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్ గుడ్ రొమాంటిక్ ఫిల్మ్ 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'. టీజీ విశ్వ ప్రసాద్, పద్మజ దాసరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సహ నిర్మాతగా వివేక్ కూచిభొట్ల, వ్యవహరిస్తున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న ఈ చిత్రానికి అతికొద్ది కాలంలోనే రచయితగా, దర్శకుడిగా తనదైన ముద్ర వేసిన శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్నారు. 'కళ్యాణ వైభోగమే' చిత్రంతో వెండితెరపై మ్యాజిక్ చేసిన హిట్ జోడి నాగశౌర్య, మాళవిక నాయర్ ఈ చిత్రంలో హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. నాగశౌర్య, శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న మూడో సినిమా ఇది. గతంలో వారి కలయికలో వచ్చిన 'ఊహలు గుసగుసలాడే', 'జ్యో అచ్యుతానంద' సినిమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆ చిత్రాలలోని సన్నివేశాలు, సంభాషణలు, సంగీతం కట్టిపడేశాయి. నటుడిగా శ్రీనివాస్ అవసరాల ఎన్నో సినిమాలతో ఆకట్టుకున్నప్పటికీ.. ఆయన రచనకి, దర్శకత్వానికి ఫిదా అయిన ప్రేక్షకులు ఆయన దర్శకత్వంలో మూడో సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ముచ్చటగా మూడోసారి నాగశౌర్యతో కలిసి దర్శకుడిగా వెండితెరపై వెన్నెల వాన కురిపించడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి' ఫస్ట్ లుక్ కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. గురువారం సాయంత్రం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. హైదరాబాద్ లో జరిగిన టీజర్ విడుదల కార్యక్రమంలో కథానాయకుడు నాగశౌర్య, కథానాయిక మాళవిక నాయర్, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల తదితరులు పాల్గొన్నారు.

## పొన్నియిన్ సెల్వన్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కి డేట్ ఫిక్స్




డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వంలో విక్రమ్, ఐశ్వర్య రాయ్ బచ్చన్, జయం రవి, కార్తీ, త్రిష, జయరామ్, ఐశ్వర్య లక్ష్మి, శోభిత ధూళిపాళ, ప్రభు, ఆర్. శరత్ కుమార్, విక్రమ్ ప్రభు, ప్రకాష్ రాజ్ లు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం పొన్నియిన్ సెల్వన్. ఈ పీరియడ్ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్ థియేటర్ల లో విడుదల అయ్యి ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ చిత్రం తమిళనాట సెన్సేషన్ క్రియేట్ చేయడం జరిగింది. అయితే ఈ చిత్రం ఇప్పుడు వరల్ టెలివిజన్ ప్రీమియర్ గా బుల్లితెర ప్రేక్షకులను అలరించడానికి సిద్ధం అవుతోంది. జెమిని టీవీ లో ఫిబ్రవరి 19 న సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుంది. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ ల పై నిర్మించిన ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ. ఆర్ రెహమాన్ సంగీతం అందించారు. బుల్లితెర పై ఈ చిత్రం ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.